నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
1
శనివారం | జులై 13, 2024 | www.navatelangana.com

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

నవతెలంగాణ - చండూరు



మండలంలోని చామలపల్లి గ్రామానికి చెందిన రాసాల పెద్ద నర్సింహాకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ రూ.36వేల చెక్కును మాజీ ఎంపీటీసీ నేర్లకంటి రవికుమార్ శుక్రవారం లబ్దిదారునికి అందజేశారు. ఈ కార్యక్రమంలో చామలపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కలకొండ వెంకటయ్య.. ఉపాధ్యక్షుడు పగిళ్ల అంజయ్య.. రాచమళ్ళ మణిపాల్ రెడ్డి, కాటం సాయిలు, నాగటి శంకర్,కాటం రవి,నేర్లకంటి వెంకన్న,శంకరయ్య, పాండరయ్య పాల్గొన్నారు.

బేకరీ షాప్ తనిఖీ

నవతెలంగాణ-హాలియా



పట్టణ పరిధిలోగల బేకరీ షాపులను శుక్రవారం మున్సిపల్ కమిషనర్ మున్వర్అలీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశుభ్రత పాటించకుండా తాగేటి, తినేటి పదార్థాల గడువు తేదీ ముగిసిపోయిన వాటిని విక్రయిస్తే జరిమానా విధిస్తామని అవసరమైతే షాపులను సీజ్ జేస్తామని హెచ్చరించారు. ఆయన వెంట ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ రవికుమార్, బిల్ కలెక్టర్లు ఉమర్, శ్రీశైలంగౌడ్ ఉన్నారు.

రిజిస్ట్రేషన్ల కోసం.. నిరీక్షణ

సర్వర్ బిజీ, కరెంటు సమస్యతో రైతులు ఇక్కట్లు



నవతెలంగాణ -వేములపల్లి

అధికారుల నిర్లక్ష్యం, సాంకేతిక సమస్యలు రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన రైతులకు శాపంగా మారింది.

వివరాల్లోకి వెళ్తే మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం భూమి రిజిస్ట్రేషన్ ల కోసం ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు రైతులు పడిగాపులు కాశారు. రైతులు మీసేవ కేంద్రాల్లో కొనుగోలు చేసిన భూమి రిజిస్ట్రేషన్ లకు స్లాట్ బుకింగ్ చేశారు. కాగా శుక్రవారం సల్కునూరు, మంగాపురం గ్రామానికి చెందిన పదిమంది రైతులు తహసీల్దార్ కార్యాలయం చేరుకున్నారు. ఉదయం ఒంటిగంట వరకు ఎలాంటి రిజిస్ట్రేషన్ కార్యక్రమాలు చేపట్టలేదు. మధ్యాహ్నం సమయంలో విద్యుత్ సరఫరా లేకపోవడంతో సాయంత్రం నాలుగు గంటల వరకు తహసీల్దార్ కార్యాలయంలోని ఇరు పార్టీలకు చెందిన రైతులు నిరీక్షణ చేశారు. వేల రూపాయలు వెచ్చించి మీ సేవలో ప్రభుత్వానికి రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించినప్పటికీ కార్యాలయంలో కాలయాపన వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.తహసీల్దార్ కార్యాలయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. దీంతోపాటు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగినట్లయితే జనరేటర్ సౌకర్యం గాని, ఇన్వర్టర్ సౌకర్యం గాని కల్పించి రైతులు ఇబ్బందులు గురికాకుండా చూడాలని కోరుతున్నారు. ప్రభుత్వానికి వేల రూపాయలు రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లిస్తున్నప్పటికీ సౌకర్యాలు లేకపోవడంపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు రిజిస్ట్రేషన్లకు ఎలాంటి సాంకేత సమస్యలు ఎత్తకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

కరెంటు సమస్య వల్ల ఆలస్యమవుతుంది తహసీల్దార్ శ్రీనివాస శర్మ

విద్యుత్ సమస్య తలెత్తడం వల్ల ఆలస్యం అవుతుంది. సంబంధిత ఏఈకి ఫోన్ చేశాను. రిజిస్ట్రేషన్ పూర్తయ్యే వరకు ఆఫీసులోనే ఉంటాం.

చెరువులు, కుంటలకు ..
గండ్లు పడకుండా పటిష్ట చర్యలు

- కలెక్టర్ నారాయణరెడ్డి

నవతెలంగాణ -నల్లగొండ కలెక్టరేట్



వర్షం కారణంగా చెరువులు, కుంటలకు గండ్లు పడకుండా ముందే పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సి. నారాయణరెడ్డి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఆర్డీవోలు, ఇరిగేషన్ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించి మాట్లాడారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని జిల్లాలో ఎక్కడైనా వర్షం నీటికి తెగిపోయేందుకు, గండ్లు పడేందుకు అవకాశం ఉన్న చెరువులను గుర్తించి వాటికి తగిన విధంగా మరమ్మతులు చేపట్టాలన్నారు. ఒండ్రు మట్టి, మొరం, ఇసుక వంటివి అక్రమ రవాణా జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ భూములు, అటవీ భూములు అన్యాక్రాంతం కాకుండా కంచె వేయించాలన్నారు. జిల్లాలోని వివిధ ప్రాజక్టుల కింద భూసేకరణపై ఆయన సమీక్షిస్తూ ప్రాధాన్యత ప్రకారంగా భూసేకరణ సమస్యలు పరిష్కరించాలని, అలాగే ప్రాజక్టుల పనులకు సంబంధించి పురోగతి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. భూసేకరణ పై సోమవారం లేదా మంగళవారం సంబంధిత రెవెన్యూ డివిజనల్ అధికారులతో సమావేశం నిర్వహించాల్సిందిగా ఇరిగేషన్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, డిఎఫ్ఓ రాజశేఖర్, ఎస్ఎల్బిసి సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి, ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, డిప్యూటీ ఇంజనీర్లు, ఏఈలు, ఆర్డీవోలు పాల్గొన్నారు.

వనంతోనే జీవనం

- డీఆర్డీఓ టి.నాగిరెడ్డి

నవతెలంగాణ- నార్కట్పల్లి



వనంతోనే జీవకోటి జీవనమని డీఆర్డీఓ , మండల ప్రత్యేక అధికారి టి. నాగిరెడ్డి పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం వనమోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరుతూ మండల స్థాయి అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా మొక్కలు నాటి వనాన్ని పెంచాలని కోరారు. వన మహోత్సవ కార్యక్రమంలో ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేసి ప్రజలతో కూడా మొక్కలు నాటించాలని సూచించారు. అదేవిధంగా ప్రజావాణి, ప్రజా పాలన కార్యక్రమాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కే ఉమేష్ సుధాకర్, ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ అరుణ్ ఏపీఓ యాదయ్య, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



యువతి ఆత్మహత్య కేసులో
ఇద్దరు నిందితుల అరెస్ట్

నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రేమపేరుతో యువతిని వేధింపులకు గురిచేసి ఆత్మహత్యకు కారకులైన ఇద్దర్ని శుక్రవారం మాడ్గులపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు వెల్లడించిన వివరాల ప్రకారం... మాడ్గులపల్లి మండలం కుక్కడం పంచాయతీ చింతలగూడెం కాలనీకి చెందిన కొత్త కళ్యాణిని అదే కాలనీకి చెందిన ఆరూరి శివ, కొమ్మనబోయిన మధు కొంతకాలంగా ప్రేమపేరుతో వేధిస్తున్నారు. మనస్థాపానికి గురైన కళ్యాణి ఈ నెల 6న ఇంట్లో ఎవరు లేని సమయంలో గడ్డి మందు తాగి ఆత్మహత్యకు యత్నించగా కుటుంబ సభ్యులు నల్గొండ ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించి ఈ నెల 9న మృతి చెందింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. నిందితులైన శివ, మధు లను అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో సీఐ వీర బాబు, ఎస్సై శోభన్ బాబు ఉన్నారు.

పరిసరాల శుభ్రత అందరి బాధ్యత

- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ



పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే బాధ్యత అందరిదని శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. 'నేను... నా మిర్యాలగూడ స్వచ్ఛ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వివిధ వార్డులలో పారిశుధ్య పనులు చేపట్టి మాట్లాడారు. ప్రజలు తమ ఇంటిని ఏ విధంగా శుభ్రంగా ఉంచుకుంటారో వీధులను అదేవిధంగా ఉంచుకోవాలని సూచించారు. వర్షాకాలంలో వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున వ్యర్థాలు ఆరుబయట పడవేయకుండా చెత్త వాహనాలకు అప్పగించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ తిరు నగర్ భార్గవ్, కాంగ్రెస్ నాయకులు. కౌన్సిలర్లు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

23వ వార్డు అశోక్ నగర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మహమ్మద్ ఆరిఫ్లి ఆధ్వర్యంలో శుక్రవారం మున్సిపల్ కార్మికులు , ప్రైవేట్ కార్మికులతో మోరీలు శుభ్రం చేశారు. ఎమ్మెల్యే బీఎల్ఆర్ పాల్గొని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ జిల్లా అధ్యక్షులు సలీమ్, ఇన్చార్జీలు గోవర్ధన చారీ, బూడిద సైదులు, ఉబ్బపల్లి కాషాయ, మొహమ్మద్ రఫీ, మొజ్, రోమన్ తదితరులు పాలొన్నారు.

జీవకోటి మునగడకు జీవనాధారం మొక్కలు :ఎమ్మెల్యే

జీవకోటి మనగడకు జీవనధారం మొక్కలేనని శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపుమేరకు శుక్రవారం ఇందిరమ్మ కాలనీ పేస్ 4 మున్సిపల్ చైర్మెన్ తిరునగర్ భార్గవ్ అధ్యక్షతన మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్ కమిషనర్ ఎండి యూసుఫ్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఈదులగూడెంలో..

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఈదులగూడెం కౌన్సిలర్ ముదిరెడ్డి నర్సిరెడ్డి కోరారు. పారిశుధ్యం పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పట్టణంలోని ఈదులగూడెం ఐదవ వార్డులో శ్రమదానం నిర్వహించారు. 30 మంది మున్సిపల్ కార్మికులతో కలిసి వార్డులో ఉన్న మురుగు కాలువలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బండి యాదగిరి రెడ్డి, మంత్రాల రుణాల్ రెడ్డి, రవి నాయక్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడంలో విఫలం

- రైతు సంఘంరాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం

నవతెలంగాణ-మునుగోడు



ఏండ్ల తరబడి నుండి పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. శుక్రవారం మండలంలోని కొంపెల్లి కల్వకుంట్ల చల్మెడ గ్రామాలలో కౌలు రైతుల సమస్యలపై సర్వే నిర్వహించారు . ప్రభుత్వం అందించే కౌలు రైతులను గుర్తించి రైతుబంధు , రైతు బీమా , రుణమాఫీ ని కౌలు రైతులకు అందించాలని సర్వే ప్రతినిధి బృందానికి కౌలు రైతుల సమస్యలు వివరించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సాగునీరు తాగునీరు అందించేందుకు నక్కల గండి డిండి ఎత్తిపోతల పథకం , చర్లగూడెం రిజర్వాయర్ పనులను పూర్తి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక నిధులను కేటాయించి ప్రాజెక్టును పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతి గ్రామంలోనూ 150 నుండి 60 మంది కౌలు రైతులు వ్యవసాయం మీదనే ఆధారపడిజీవిస్తున్నారన్నారు. వారికి కూడా ప్రభుత్వం రుణాలివ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు వడ్లమూడి హనుమయ్య, రామారావు , సూర శంకర్ , నరసింహ , బొందు నరసింహ , బొందు సుందరయ్య , ఎట్టయ్య , రాజయ్య తదితరులు ఉన్నారు.

కౌలు రైతులకు రైతు సంక్షేమ పథకాలు వర్తింపజేయాలి

చండూరు : కౌలు రైతులకు రైతు సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని,రుణ గుర్తింపు కార్డులు ఇవ్వాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులుబండ శ్రీశైలం అన్నారు. శుక్రవారం గట్టుప్పల మండల పరిధిలోని వెల్మకన్నె గ్రామంలోకౌలు రైతుల సమస్యలపై సర్వే నిర్వహించారు. కౌలు రైతులకు పంట రుణాలు, రైతుబంధు, రుణమాఫీ, ప్రభుత్వమే అందజేయాలని సర్వే బృందానికి వివరించారు. కౌలుకు సంబంధించినది ప్రతి ఎకరానికీ రూ.10వేలీ17 వలే వరకు కౌలు చెల్లిస్తున్నారన్నారు. ప్రతి గ్రామంలో100నుండి 120మంది కౌలు రైతులుపత్తి,మిర్చి,వరి,కందులు వంటి వ్యవసాయ పంటలమీదనే ఆధారపడిజీవిస్తున్నారన్నారు. వీరికి ప్రభుత్వ నుండి పంట రుణాలు అందడం లేదన్నారు.భూ ధరణి సమస్యలు ప్రతి గ్రామంలోనూ ఉన్నాయన్నారు. భూ సమస్యలను పరిష్కారం చేయకపోవడం వల్ల రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్. మారయ్య, జి. శౌరెడ్డి, వల్లూరి మల్లేశం, ఎట్టయ్య, టేకుమెట్ల కృష్ణ, భీమనపల్లి నరసింహ, ఎంటయ్య, చింతకాయల సత్తయ్య,బి. మహేష్, తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ బలోపేతానికి కృషి

- యూత్ కాంగ్రెస్ ఎన్నికల అధికారి కపిల్ దామోదర్

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్



యూత్ కాంగ్రెస్ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని యూత్ కాంగ్రెస్ ఎన్నికల అధికారి కపిల్ దామోదర్ అన్నారు. శుక్రవారం నల్గొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో జరిగిన యూత్ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇండియన్ యూత్ కాంగ్రెస్ ఇప్పటివరకు ఉన్న అన్ని కమిటీలను రద్దు చేసినట్లు తెలిపారు. యూత్ కాంగ్రెస్ కమిటీలో పోటీ చేయడానికి ఆసక్తి ఉన్నవారు విత్ ఐవైసీ యాప్ ద్వారా ఎన్నికలలో పోటీ చేయవచ్చని వివరించారు. 18 నుంచి 35 ఏండ్ల వారు పోటీ చేయడానికి అర్హులని వెల్లడించారు. ఈనెల 20 వరకు నామినేషన్, 22 నుంచి 26 వరకు స్క్రూటీని, 28న అభ్యర్థుల జాబితాను ప్రకటించనున్నట్టు తెలిపారు. ఆగస్టు 5 నుంచి సెప్టెంబర్ 5 వరకు సభ్యత్వ నమోదు, ఎన్నికలు,నిర్వహించనున్నట్టు తెలిపారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలలో పోటీ తత్వం పెరగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ పార్లమెంట్ ఇంచార్జి కోర్ర రాంసింగ్, నల్గొండ అసెంబ్లీ అధ్యక్షులు షేక్ జహంగీర్ బాబా, జనరల్ సెక్రెటరీలు పుట్ట రాకేష్, మంచికంఠ సిద్ధార్థ, నల్గొండ టౌన్ అధ్యక్షులు గాలి నాగరాజు, ఉపాధ్యక్షులు నందిని, నల్గొండ మండల అధ్యక్షుడు కొప్పు నవీన్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అదనపు కలెక్టర్ తనిఖీ

నవతెలంగాణ -చిట్యాల టౌన్



మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం అదనపు కలెక్టర్ టి పూర్ణ చంద్ర ఆకస్మిక తనిఖీ చేశారు. సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా రాబీస్ వ్యాక్సిన్ , చిన్న పిల్లల్ల వాక్సిన్ పరిశీలించారు. ఆరోగ్య కేంద్రం ప్రాంగణంలో ఉన్న ప్రజలు, అడ్మిట్ అయిన పెషంట్ల తో మాట్లాడి అందుతున్న వైద్య సదుపాయాల గురించి తెలుసుకోని సంతృప్తి వ్యక్తం చేశారు.రానున్న సీజనల్ వ్యాధుల గురించి వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు .ఆయన వెంట చిట్యాల మునిసిపల్ కమిషనర్ విరేందర్ , వైద్యాధికారి డాక్టర్.సయ్యద్ అజార్ అహ్మద్, డాక్టర్ సత్యా నరేష్,సిచ్ వి శ్రీనివాస్ చక్రవర్తి,సుపర్వైజర్ నర్సమ్మ , సిబ్బంది ఉన్నారు.

రెండేండ్లుగా పెండింగ్లో సరెండర్ లీవ్, జీపీఎఫ్ బిల్లులు

నవతెలంగాణ - చండూరు



రెండెండ్లుగా పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయుల సరెండర్ లీవ్, మెడికల్ రీయింబర్స్మెంట్, జీపీఎఫ్ బిల్లులను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి కె. కృష్ణారెడ్డి, మండల అధ్యక్షులు బి. పురుషోత్తమ రాజు డిమాండ్ చేశారు. ఆ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం శనివారం మండలంలోని నామాపురం,తెరట్ పల్లి, వెల్మకన్నె, ఘట్టుప్పల, అంతంపేట, ప్రాథమిక,ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. పాఠశాలలలో స్కావేంజర్, స్వీపర్లు లేక పోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వెంటనే ప్రభుత్వం సర్వీస్ పర్సన్స్ ను నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గట్టుప్పల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జె.అమృతాదేవి,టీఎస్ యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి నాగ దుర్గాప్రసాద్, కోశాధికారి బి.వెంకటేశ్వర్లు. పార్వతమ్మ, లక్ష్మి, కవిత, సునీత,మంజులత,లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

శిథిలావస్థలో మూసీ డిస్ట్రిబ్యూటరీలు: సీపీఐ(ఎం)

నతెలంగాణ -కేతెపల్లి



మూసీ ప్రాజెక్ట్ కుడి కాలువ డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ పూర్తిగా శిథిలావస్థలో ఉన్నాయని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని చీకటి గూడెం గ్రామపంచాయతీ పరిధిలో గల 16వ డిస్ట్రిబ్యూటర్ను ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో పరిశీలించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూసీ కుడికాలువ డిస్ట్రిబ్యూటరీలు శిథిలావస్థలో ఉన్నాయన్నారు. వర్షాలు పడి రైతులు సేద్యానికి తయారైన కూడా అధికారులు డిస్ట్రిబ్యూటరీలను బాగు చేయకుండా నిర్లక్ష్యంగా వదిలేశారన్నారు. 16వ నెంబర్ డిస్ట్రిబ్యూటంక్ గండిపడి ఉందని చెప్పారు.దానిని అలాగే వదిలేస్తే కాలువ కట్ట తెగిపోయే ప్రమాదముందన్నారు. వెంటనే మరమ్మతులు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి లూర్దు మారయ్య ,మండల మాజీ కార్యదర్శి లకపాక రాజు, ఆ సంఘం జిల్లా నాయకులు కోట లింగయ్య రైతు సంఘం మండల నాయకులు సాదే నాగయ్య, నగరకంటి సత్యం పాల్గొన్నారు.

పత్తి సాగులో సస్యరక్షణ చర్యలు

నవతెలంగాణ -పెద్దవూర



రైతులు పత్తి చేలలో సస్య రక్షణ చర్యలు చేపట్టాలని వ్యవసాయాధికారులు అన్నారు. మండలంలోని మండలం లోని వెల్మగూడెం, తుంగతుర్తి, చలకుర్తి గ్రామాల్లో శుక్రవారం పత్తి పంటలను కృషి విజ్ఞానకేంద్రం కంపాసాగర్ శాస్త్రవేత్తలు చంద్రశేఖర్, రాములమ్మ, పల్లవి,పెద్దవూర, అనుముల మండలం లోని పలు గ్రామాల్లో పత్తిచేలను పరిశీలించి రైతులకు సూచనలు చేశారు. పత్తి సాగులో తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలను వివరిస్తూ క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో యంగ్ ప్రొఫెషనల్స్ చక్రవర్తి, కిరణ్, రైతులు పాల్గొన్నారు .

నేడు రాజధాని బస్ సర్వీస్ ప్రారంభం

నవతెలంగాణ -నల్గొండ కలెక్టర్

నల్గొండ డిపో నుండి హైదరాబాద్కు నూతన రాజధాని బస్ సర్వీసును రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి శనివారం ఉదయం 11 గంటలకు ప్రారంభిస్తారని ఆర్టీసీ అర్ఎం. రాజశేఖర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్టీసీ అధికారులు, సూపర్వైజర్లు, ఉద్యోగులు, వెల్ఫేర్ కమిటీ మెంబర్లు సకాలంలో హాజరుకావాలని తెలిపారు.

ఘనంగావీడ్కోలు సమావేశం

నవతెలంగాణ- చింతపల్లి



మండలంలోని ఎం మల్లేపల్లి పాఠశాలలో బదిలీ అయిన ఉపాధ్యాయులకు వీడ్కోలు సమావేశం శుక్రవారం నిర్వహించారు. బదిలీ అయిన ఉపాధ్యాయులు కే.పద్మమ్మ ,ఎస్.రేణుక ,కే.యాదగిరి, జి.కవితలను ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు తమ జ్ఞాపకంగా. విద్యార్థులకు రైటింగ్ ప్యాడ్స్ నోట్ బుక్స్ పౌచెస్ అందజేశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
శనివారం | జులై 13, 2024 | www.navatelangana.com

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి



నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతిచెందిన ఘటన శుక్రవారం మండల పరిధిలోని తుమ్మల పెన్‌పహాడ్ గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన పిడమర్తి ఎల్లయ్య(68) శుక్రవారం మధ్యాహ్నం తన ఇంటినుండి గేదెను తోలుకుని చర్చివైపు వెళ్తుండగా వెనక వైపు నుండి గుర్తు తెలియని వ్యక్తులు ద్విక్రవాహనంతో ఢీ కొనగా ఎల్లయ్య అక్కడే రోడ్డుపై పడటం వలన తలకు తీవ్ర గాయాలు అయి అక్కడికి అక్కడే మృతి చెందాడు. ఢీకొట్టిన ద్విక్రవాహనంపై ఇద్దరు వ్యక్తులు ప్రయాణిస్తూ వాహనం ఆపకుండా వెళ్లినట్టు తెలిసిందని ఈ సంఘటనపై ఎల్లయ్య కుమారడు రాములు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సైదులు తెలిపారు.

ఉపాధ్యాయులకు బదిలీలు సహజం: డీఈవో



నవతెలంగాణ-అర్వపల్లి

ఉపాధ్యాయులకు బదిలీలు సహజమని జిల్లా విద్యాధికారి కే అశోక్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని అడివెముల గ్రామంలో గత 12 సంవత్సరాల నుండి ఉపాధ్యాయునిగా పనిచేసి బదిలీపై వెళ్తున్న తలిశెట్టి కరుణాకర్ బదిలీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బి.బాలునాయక్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కుంభం ప్రభాకర్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లింగంపల్లి యాదమ్మ ఉపాధ్యాయురాలు యస్. కరుణ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ దందాకు అడ్డాగా.. హుజూర్‌నగర్

- అధికారుల సహకారంతోనే దందా !
- కాంట్రాక్టర్ల మధ్య పంపకాల చిచ్చు
- వాటాలు కుదరకే ఒకరిపై ఒకరు సమాచారం
- గోడౌన్ ఇన్‌చార్జి నభి సస్పెన్షన్

నవతెలంగాణ-హుజూర్‌నగర్

రేషన్ బియ్యం దందాకు హుజూర్‌నగర్ నియోజకవర్గం అడ్డాగా మారింది. ఈ నియోజకవర్గంలోని మండలాల్లో నేరేడుచర్ల, పాలకవీడు, మఠంపల్లి, మేళ్లచెరువు మండలాల్లో ఈ దందాకు అడ్డూఅదుపూ లేకుండా పోయింది. అధికారుల సహకారంతోనే ఈ దందా సాగుతున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. కాంట్రాక్టర్ల, డీలర్ల మధ్య వచ్చిన పంపకాల తేడా వల్లనే ఇటీవల కాలంలో వాడపల్లిలో పెద్దమొత్తంలో బియ్యం పట్టుకున్నట్టు సమాచారం. మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ నియోజకవర్గంలో ఇలాంటి వరుస ఘటనలు జరగడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ప్రభుత్వం అందించే సబ్సిడీ బియ్యం పక్కాగా పేదలకు అందాల్సి ఉండగా ఆ బియ్యాన్ని డీలర్లు యథేచ్ఛగా బ్లాక్ మార్కెట్‌కు తరలించడం రేషన్ గోడౌన్‌లోనే ఉంచి అక్కడ నుండి సరిహద్దులు దాటించడం తరచుగా జరుగుతోంది. రేషన్ బియ్యంకు సంబంధించిన బియ్యం రైస్ మిల్లు నుండి స్టాకు గోడానికి వచ్చినట్లు స్టాకు గోడౌన్ నుండి రేషన్ షాపులకు పంపిణీ జరిగినట్లు అంతా కాగితాల్లో నమోదవుతుంది. వాస్తవంగా ఆ బియ్యం గోడౌన్‌కు రాకుండగానే వచ్చినట్లు కాగితాలలోనే చూపుతున్నారు. కాంట్రాక్టర్ల సహకారంతో సరిహద్దులు దాటిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. వచ్చిన ఆదాయం తలా కొంత పంచుకుంటున్నట్టు విశ్వసనీయ సమాచారం. రెవెన్యూ సివిల్ సప్లై పోలీస్ అధికారుల కను సన్నాల్లోనే జరుగుతుందనేది బహిరంగ రహస్యం. అయినప్పటికీ ఏదో ఒక సందర్భంలో బియ్యం దొరికినప్పుడు హడావుడి చేసి రేషన్ డీలర్లపై



కేసులు నమోదు చేసి చేతులు దులుపుకుంటున్నారు. అధికారులు మాత్రం క్షేత్రస్థాయిలో తరచుగా బియ్యం స్టాక్ గోడౌన్ గ్రామాలలో రేషన్ షాపులను బియ్యం ఇచ్చే రైస్ మిల్లులను తనిఖీ చేసినట్లయితే వాస్తవాలు బయటపడేవి. అవేవీ చేయకుండా నెల నెల తమ కొచ్చే మామూళ్లతోనే సరిపెట్టుకోవడంతోనే ప్రజలకు అందాల్సిన బియ్యం పక్కదారి పడుతున్నాయి. తీగ లాగితే డొంకంతా కదిలినట్లు శుక్రవారం వాడపల్లిలో 22 టన్నుల బియ్యం పట్టుబడిన విషయం తెలిసిందే. ఈ బియ్యం హుజూర్నగర్ నియోజకవర్గంకు సంబంధించినవని పోలీసులు గుర్తించడంతో జిల్లా పౌరసరఫరాల అధికారి రాములు శనివారం హుజూర్‌నగర్ గోడౌన్‌ను తనిఖీ చేశారు. గోదాములో ఉండాల్సిన బియ్యం కంటే 424 క్వింటాళ్ల బియ్యం తక్కువగా ఉన్నట్లు గుర్తించారు. తదుపరి నివేదికను కలెక్టర్ అందించారు. హుజూర్‌నగర్ పౌరసరఫరాల గోడౌన్ ఇన్‌చార్జ్ నభిని సస్పెండ్ చేస్తూ జిల్లా అదనపు కలెక్టర్ లత శనివారం ఉత్తర్వులను ఇచ్చారు. అదేవిధంగా నేరేడుచర్ల మండలంలోని మేడారం బక్కయ్య గూడెం పెంచికలదిన్నె గ్రామాల రేషన్ డీలర్ల బియ్యం అక్రమ రవాణా కేసులో ఉండటంతో ఆ డీలర్లు అరెస్టు కావడంతో పౌర సరఫరాల అధికారులు ప్రాథమిక విచారణ అనంతరం ఆ గ్రామాల్లో రేషన్ పంపిణీ పక్క గ్రామాల డీలర్లకు అప్పగించారు. అదేవిధంగా పాలకీడు మండలం కోమటికుంట తండా తండా నుండి ఆంధ్రకు తరలుతున్న 40 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పాలకీడు పోలీసులు పట్టుకున్నారు. మఠంపల్లి మండలంలోనూ 35 క్వింటాళ్ల బియ్యం పోలీసులు పట్టుకున్నారు. నిందితులను విచారిస్తున్న క్రమంలో ఇదే మండలంలోని అల్లీపురంలో రాధిక రైస్ ఇండస్ట్రీలో 250 కొత్త సంచుల్లో నింపి రవాణాకు సిద్ధం చేసినట్టు తెలిసింది. ఈ బియ్యాన్ని కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. రాధిక ఇండస్ట్రీకి చెందిన వ్యక్తులు పరారీలో ఉన్నట్లు ఎస్సై తెలిపారు. ఈ విధంగా హుజూర్నగర్ నియోజకవర్గం లో విచ్చలవిడిగా అడ్డు అదుపు లేకుండా పిడిఎఫ్ బియ్యాన్ని డీలర్లు పక్కదారి పట్టిస్తుండటంతో అధికారులు చలనం వచ్చింది. కలెక్టర్ ఆదేశాల మేరకు పలు గ్రామాల్లో రేషన్ షాపులను తనిఖీ చేస్తున్నట్టు తెలుస్తుంది. శుక్రవారం హుజూర్ నగర్ మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలోని రేషన్ షాపును అదేవిధంగా గరిడేపల్లి మండల పరిధిలోని రాయిని గూడెం రేషన్ షాపును ఆర్డీవో శ్రీనివాసులు డిటిసిఎస్ రాజశేఖర్ తనిఖీలు చేశారు. పిడిఎస్ బియ్యం పక్కదారి పట్టినట్లయితే 6-ఏ సెక్షన్ కింద కేసు నమోదు చేయడంతో పాటు క్రిమినల్ కేసులో నమోదు చేస్తామని ఆర్డీవో శ్రీనివాసులు తెలిపారు. సకాలంలో రేషన్ షాపులు తీయాలని స్టాక్ రిజిస్టర్ మైంటైన్ చేయాలని సమయపాలన పాటించాలని ఆయన డీలర్లకు తెలియజేశారు విధిగా అధికారులు నిజాయితీగా క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి తప్పులకు పాల్పడుతున్న రేషన్ డీలర్లపై చర్యలు తీసుకోకపోయినట్లయితే రేషన్ బియ్యం పక్కదారి పట్టడం అనేది నిలువరించడం అసాధ్యం. అధికారుల తనిఖీలు క్రమంగా ఉన్నట్లయితే రేషన్ బియ్యం సక్రమంగా లబ్ధిదారులకు అందుతాయి.

అసత్య ప్రచారాలు నమ్మొద్దు

- యువకుడిపై దాడి చేసిన ఘటనలో అనేక కోణాల్లో దర్యాప్తు చేస్తున్నాం: డీఎస్పీ రవి

నవతెలంగాణ- సూర్యాపేట



యువకుడిపై దాడి చేసిన ఘటనపై అసత్య ప్రచారాలు నమ్మవద్దని, ఈ ఘటనపై అనేక కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని డీఎస్పీ రవి తెలిపారు. సూర్యాపేట పట్టణంలోని అంజలి స్కూల్ సమీపంలో యువకుడిపై మరి కొంతమంది యువకులు గురువారం రాత్రి దాడి చేసిన విషయంలో సంఘటన స్థలాన్ని శుక్రవారం డీఎస్పీ రవి పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఘటన జరిగిన ప్రాంతాన్ని పరిశీలించడం జరిగిందని, ఈ ఘటనపై కేసు నమోదు చేశామని తెలిపారు. గంజాయి మత్తులో ఈ ఘటనకు పాల్పడ్డారా ? లేదా మరి ఏదైనా కోణం దాగి ఉందా ? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఇంకా పూర్తిగా నిర్ధారణ కానీ ఈ సంఘటనకు సంబంధించిన విషయాలను సోషల్ మీడియాలో వైరల్ చేయొద్దని విజ్ఞప్తి చేశారు. త్వరలోనే ఘటనకు సంబంధించి వివరాలు వెల్లడిస్తామని చెప్పారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని, గంజాయి మత్తులో దాడి చేసి ఉంటే అందుకు బాధ్యులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. గంజాయి సేవించినా, విక్రయించినా విక్రయిస్తే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు.

అక్రమ నిర్మాణలను పరిశీలించిన తహసీల్దార్



- నవతెలంగాణ వార్తకు స్పందన్న
- 70 మందికి నోటీసులు జారీ

నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లా కేంద్ర పరిధిలో గల కుడకుడాలోని 126వ సర్వే నెంబర్‌లో విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయని గురువారం నవతెలంగాణ దినపత్రికలో వచ్చిన వార్తపట్ల చివ్వెంల మండల తహసీల్దార్ కృష్ణయ్య స్పందించారు. ఈ మేరకు శుక్రవారం రెవెన్యూ సిబ్బందితో కలిసి ఆయన 126 సర్వే నెంబర్‌లో గల ప్రభుత్వ భూమిని పరిశీలించారు. కాగా ఇక్కడి అక్రమ నిర్మాణదారులు ప్రభుత్వ భూమితో పాటు ప్రక్కనే కె.చంద్రశేఖర్‌కు చెందిన 127వ సర్వే నెంబర్ భూమిలో వంద గజాల స్థలాన్ని ఆక్రమించి ఇంటి నిర్మాణం చేపట్టడాన్ని వారు గమనించారు. అదేవిధంగా ప్రభుత్వానికి చెందిన స్థలంలో దాదాపుగా 70 మంది అక్రమంగా ఇండ్లను నిర్మించుకోవడాన్ని చూసిన తహసీల్దార్ తక్షణమే నిర్మాణం చేపడుతున్న ఇళ్లను కూల్చివేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఇందులో ఎవరైనా అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా ప్రస్తుతం 70 మంది వరకు ఇందులో అక్రమంగా ఇండ్లు నిర్మించుకున్నారని వారికి నోటీసులు జారీ చేసినట్టు తెలిపారు. ఇక్కడి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పైస్థాయి అధికారులకు నివేదిక అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఆయన వెంట ఆర్ఐ శ్రావణి, సర్వేయర్ శ్రీనివాసరావు, సిబ్బంది వున్నారు.

కాలువ లైనింగ్ పనుల గురించి మంత్రికి వివరిస్తాం

- ఓయూ జేఏసీ నాయకుడు సోమగాన నరేంద్ర గౌడ్



నవతెలంగాణ-హుజూర్‌నగర్

ముత్యాల బ్రాంచ్ కెనాల్ కాలువ పనులను ప్రజా కళాకారుడు బాద నరసయ్యతో కలిసి ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ నాయకుడు సోమ గాన నరేంద్ర గౌడ్ పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాలువ పనుల్లో నాణ్యత లోపించిందని నాణ్యత లేని పనులు చేయటం వల్ల ప్రజాధనం దుర్వినియోగం కావడమే కాకుండా రైతులకు ఆశించిన మేరకు ఫలితాలు అందవు అన్నారు సైడ్ కాలువ కట్టలను అడుగు భాగం పనులను పరిశీలించారు. కాలం నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటించడం లేదన్నారు పనులకు సంబంధించిన శాంపిల్స్‌ను ల్యాబ్‌కు పంపించి పరీక్ష చేయించాలన్నారు ఈ పనుల తీరును భార్య నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి మరియు జిల్లా కలెక్టర్కు తెలియజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్ పాల్గొన్నారు.

దేవాలయ ప్రాంగణంలో హరితహారం

నవతెలంగాణ-చింతలపాలెం

శ్రీ ఉమామహేశ్వర స్వామి, ఆంజనేయ స్వామి దేవస్థానం నందు మొక్కలు నాటడం జరిగిందని దేవాలయ చైర్మెన్ అంబటి రామకృష్ణారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని శ్రీ ఉమామహేశ్వర స్వామి, ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో తాసీల్దార్ సురేందర్ రెడ్డి, ఎస్ఐ సైదిరెడ్డి లు ముఖ్య అతిథులుగా పాల్గొని మొక్కలు నాటడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రరెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గుజ్జుల నరేందర్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చింతిరాల సురేందర్, కాంగ్రెస్ నాయకులు గంధం చంద్రయ్య, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి చింతిరాల రవి, సిపిఐ నాయకులు తాళ్లూరి సత్యం, చిత్తలూరి వీరబాబు, ఎమ్మార్పీఎస్ నాయకులు చిలక యేసు, ఫీల్డ్ అసిస్టెంట్ డి ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు

సీజనల్ వ్యాధుల పట్ల దృష్టి పెట్టాలి

- ధరణి సమస్యలు తక్షణమే పరిష్కరించాలి: కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



నవతెలంగాణ-పెన్‌పహాడ్

జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ శుక్రవారం మండలంలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, తహసిల్దార్ కార్యాలయం, జెడ్పీ ఉన్నత పాఠశాలలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వనమొహమత్సవం సందర్భంగా మొక్కను నాటారు. అనంతరం వర్షాకాలంలో వ్యాపించే సీజనల్ వ్యాధులపై వైద్యాధికారులు, ఆరోగ్య సిబ్బంది దృష్టి పెట్టాలని, జ్వరాలు, వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆసుపత్రి ఆవరణలోని కాలి ప్రదేశంలో పండ్ల మొక్కలు పూల మొక్కలు నాటాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు. నెల తర్వాత మళ్ళీ తనిఖీ చేస్తామని తెలిపారు. అనంతరం రికార్డులను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. తహసిల్దార్ కార్యాలయంలో ధరణిలో పేరుకుపోయిన పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని, సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలు సలహాలు అందించారు. ధరణి దరఖాస్తులు చేసుకున్న రైతులను ఎటువంటి ఇబ్బందులు జరగకుండా చూడాలని ఆయన తెలిపారు. అనంతరం కార్యాలయ రికార్డులను పరిశీలించారు. జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులతో ముచ్చటించి పదికి పది జీపిఏ తెచ్చుకోవాలని అన్నారు. మధ్యాహ్న భోజనం మెనూ పాటించాలని పేర్కొన్నారు. అనంతరం టీచర్ల హాజరు, తదితర రిజిస్టర్లను పరిశీలించారు. తిరిగి వెళ్తున్న క్రమంలో మండలంలోని సింగారెడ్డిపాలెం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మహేందర్ రెడ్డి, ఎంపిడిఓ జె వెంకటేశ్వర్ రావు, మండల వైద్యాధికారి స్రవంతి, మండల విద్యాధికారి రవి, డిటి లాలు నాయక్, సీనియర్ అసిస్టెంట్ కృష్ణారెడ్డి, ఆర్ఐ సుందరి మట్టయ్య, పంచాయతీ కార్యదర్శి శివనాయక్ పాల్గొన్నారు.

29 టూవీలర్ వాహనాల సీజ్

నవతెలంగాణ-హుజూర్‌నగర్



ఎస్పీ ఆదేశాల మేరకు పట్టణంలో టూ వీలర్స్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించినట్లు సీఐ చరమంద రాజు తెలిపారు. నెంబర్ ప్లేట్ లేని 29 వాహనాలను స్వాధీనం చేసుకొని సీజ్ చేశామని తెలిపారు. వాహనదారులు తప్పకుండా నెంబర్ ప్లేట్లను కలిగి ఉండాలి అదేవిధంగా లైసెన్సు ఇన్సూరెన్స్ తప్పక ఉండాలన్నారు వాహనాలకు నెంబర్ ప్లేట్ లేకపోయినట్లయితే వాటి వాహనాల ద్వారా నిషేధిత పదార్థాలను సరఫరా చేసే అవకాశం ఉందన్నారు మైనర్లకు వాహనాలు ఇవ్వరాదు అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఐ ముత్తయ్య ఏఎస్ఐలు బలరామిరెడ్డి జె రమేష్ లు పాల్గొన్నారు.

చేతి వృత్తిదారుల షాపులు తొలగించొద్దు

- మున్సిపల్ కమిషనర్‌కు వినతి



నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్నగర్ పట్టణంలోని పీర్ల చావడి ప్రాంతంలో గత 40 సంవత్సరాల నుండి రోడ్డుపై డబ్బాలు వేసుకొని చేతివృత్తులు నిర్వహించుకుంటున్న వారి షాపులను తొలగించడానికి మున్సిపల్ అధికారులు ప్రయత్నించటం సరైనది కాదని రజక సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. పట్టణంలో కోట్ల రూపాయల విలువ గల మునిసిపల్ స్థలాలను ఆక్రమించుకున్న వారిని వదిలిపెట్టి నిరుపేదలైనటువంటి వాళ్ళ యొక్క స్థలాలను తొలగించడానికి మున్సిపల్ అధికారులు సిద్ధం కావడం ఎంతవరకు న్యాయమన్నారు. అధికారులకు చిత్తశుద్ధి ఉంటే పట్టణంలో అన్యాక్రాంతమైన మున్సిపల్ స్థలాలన్నింటినీ తిరిగి స్వాధీనం చేసుకోవాలన్నారు. వినతిని అందజేసిన వారిలో రజక సంఘం నాయకులు దుగ్గి బ్రహ్మం రేపాకుల మురళి ఇందిరాల రాంబాబు గూడెపు దీప ఇందిరాల పిచ్చయ్య ఉన్నారు.

రేషన్ దుకాణాల్లో ఆర్డీవో ఆకస్మిక తనిఖీలు



నవతెలంగాణ కోదాడరూరల్

పట్టణంలోని రేషన్ దుకాణాలను ఆర్డీఓ సిహెచ్ సూర్యనారాయణ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేసారు. పట్టణంలోని 1, 13 రేషన్ షాపులను తనిఖీ చేశారు. డీలర్ల వద్ద నిలువ ఉన్న బియ్యం, రికార్డులో నమోదైన వివరాలు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రేషన్ బియ్యంతో అక్రమ వ్యాపారం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, డీలర్ షిప్ రద్దు చేస్తామని హెచ్చరించారు. గ్రామాల్లో బియ్యం కొనే వాళ్ళ పై నిఘా పెట్టినట్లు తెలిపారు. ఇటీవల రేషన్ బియ్యం అక్రమ వ్యాపారం కోదాడ డివిజన్ లో జోరుగా నడుస్తుండమ్ తో జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేసి అధికారులను అప్రమత్తం చేయడం తో తనిఖీలు ముమ్మరం చేసినట్లు సమాచారం. వారి వెంట డిడి అనిల్, డిప్యూటీ తహసిల్దార్ అనిల్ బాబు, సిసి గంట పొంగు విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

'కార్పొరేట్ స్థాయిలో సంజీవని న్యూరో వైద్యశాల'

నవతెలంగాణ-కోదాడరూరల్



నగరాలకు దీటుగా పట్టణంలో అత్యాధునిక వైద్య పరికరాలతో కార్పొరేట్ స్థాయిలో సంజీవని న్యూరో సూపర్ స్పెషాలిటీ వైద్యశాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని హుజూర్నగర్ రోడ్‌లో డాక్టర్ సంజీవ్ కుమార్ నూతనంగా ఏర్పాటు చేసిన సంజీవని న్యూరో సూపర్ స్పెషాలిటీ వైద్యశాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు జూకురి అంజయ్య, మునిసిపల్ చైర్మన్ సామినేని ప్రమీల రమేశ్, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ మహబూబ్ జానీ,ప్రగతి నాగేశ్వరరావు, బొలిశెట్టి కృష్ణయ్య, డా ఈఎస్టీ ప్రసాద్, డా రాఘవ రావు తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీని పరిశీలించిన డిప్యూటీ డీఎంహెచ్ఓ



నవతెలంగాణ-గరిడేపల్లి

మండల కేంద్రమైన గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని శుక్రవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆకస్మికంగా తనికీ చేసి అక్కడి పరిస్థితిని జిల్లా వైద్యాధికారికి ఫోన్ ద్వారా చెప్పి ఆరోగ్యకేంద్రాన్ని పరిశీలించి నివేదికను అందించాలని ఆదేశించటంతో సాయంత్రం హుటాహుటిన డిప్యూటి డీఎంహెచ్ఓ చంద్రశేఖర్ గరిడేపల్లి ఆరోగ్యకేంద్రానికి వచ్చారు. ఆరోగ్యకేంద్రంలోని రికార్డులు, స్టాక్ రిజిస్టర్, ఓపి రిజిస్టర్ ఎలాంటి వివరాలు లేకపోవటంతో వైద్యాధికారిపై సీరియస్ అయ్యారు. సిబ్బంది పనితీరుపై ఆయన ఆరా తీశారు. వృత్తి పట్ల నిర్లక్ష్యంగా పనిచేస్తే కఠినచర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆరోగ్యకేంద్రంలోని పరిస్థితిని చూసి ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. వెంటనే ఆరోగ్యకేంద్రం పనితీరు మారాలని ఆయన ఆదేశించారు. పనితీరు మార్చుకోకపోతే విధాన పరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-గరిడేపల్లి

మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో శుక్రవారం సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అరస్మిక తనికీలు చేశారు. మండలంలోని గడ్డిపల్లి శివారులో ఇటీవల సీజ్ అయిన ఒక రైసిమిల్లును ఆయన పరిశీలించారు. అనంతరం మోడల్ కళాశాల, పాఠశాలను ఆయన తనికీ చేశారు. తరగతి గదులను ఆయన పరిశీలించారు. విద్యార్థులకు పాఠాలు బోధించారు. పాఠశాలలో, కళాశాలలో ఏవైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. టాయిలెట్స్ సక్రమంగా లేవని తెలపగా ఆ సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఎస్సి వసతి గృహాన్ని సందర్శించారు. అనంతరం గరిడేపల్లిలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని ఆయన తనికీ చేశారు. ఆరోగ్యకేంద్రంలో స్టాక్ రిజిస్టర్ను అడిగారు, రాపిడ్ టెస్టులపై ఆరా తీశారు. ల్యాబ్ టెక్నిషయన్ లేకపోవటంతో వివరాలు అడిగగా సెలవులో ఉన్నట్లు వైద్యాధికారి తెలిపారు. ఆరోగ్యకేంద్రంలో శానిటేషన్ సరిగ్గా లేదని వెంటనే డిఎంఎచ్వోకి ఫోన్ చేసి ఆరోగ్యకేంద్రం పరిస్థితి బాగాలేదని ఒకసారి పరిశీలించి నివేదిక అందించాలని కలెక్టర్ ఆదేశించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.



పాఠశాలకు ప్రహరీగోడ లేక ఇబ్బందులు పడుతున్నట్లు మండల విద్యాధికారి చత్రునాయక్ కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. పలు రికార్డులు తనికీ చేశారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో తనిఖీ చేశారు. అర్హులైన వారు సంక్షేమ పథకలు అందకుంటే ఈకౌంటర్‌లో పిర్యాదు చేయాలని, గతంలో ప్రజాపాలన కార్యక్రమంలో ఇచ్చిన దరఖాస్తులో తప్పులుంటే సరిచేస్తారని తెలిపారు. అక్కడినుంచి తహసిల్దార్ కార్యాలయాన్ని పరిశీలించారు. కలెక్టర్ వెంట తహసిల్దార్ కవిత, ఇన్చార్జీ ఎంపిడివో సోమసుందర్రెడ్డి, మండల విద్యాధికారి చత్రునాయక్‌తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

కోదాడ పెద్దచెరువు శిఖం భూమి కబ్జా



- పట్టించుకోని అధికారులు
- అధికారులు ఏర్పాటు చేసిన బోర్డులు సహితం తొలగింపు
- చెరువు చుట్టూ రక్షణ గోడ ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణ పరిధిలో భూముల ధరలకు రెక్కలు రావడంతో పట్టణంలోని పెద్ద చెరువు శిఖం భూములపై కొందరు దుండగుల కనున్నపడింది. శిఖం భూమిలో మట్టి పోసి కబ్జాకు ప్రయత్నిస్తున్నారు. పెద్ద చెరువు చుట్టూ శికం భూములు కబ్జాకు గురవుతున్నాయి. ఇలా గురవుతున్నా ప్రజాప్రతినిధులు అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. శిఖం భూములలో మట్టి పోసి కబ్జా చేస్తున్నారని పలు సామాజిక మాధ్యమాల ద్వారా అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లినా ఆ మట్టిని తొలగించకుండా చోద్యం చూస్తున్నారు. పట్టణంలోని ప్రధాన రహదారిపై గోపయ్య చారి విగ్రహం సమీపంలో చెరువులో మట్టి పోసి చదును చేశారు. గతంలో ఇదే స్థలంలో మట్టి కుప్పలు ఏర్పాటు చేసి డబ్బా కొట్టు వేయడానికి ప్రయత్నించిగా సామాజిక కార్యకర్తలు ఆందోళన చేయడంతో అధికారులు కదిలి ఈ స్థలంలో అధికారులు కబ్జా కాకుండా బోర్డులను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం వాటిని కూడా తీసివేసి యథేచ్ఛగా కబ్జాకు యత్నిస్తున్నారు. వేసవికాలంలో చెరువులు ఎండిపోవడంతో చెరువు శిఖం భూములను అనేక ఎకరాలు మట్టి పోసుకుని కబ్జాకు యత్నిస్తున్నారు. చెరువు కబ్జాకు గురికాకుండా చెరువు చుట్టూ రక్షణ గోడ ఏర్పాటు చేయాలి అని పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు.

మా దృష్టికి కూడా వచ్చింది: ఎన్ఎస్పి ఏఈ సువర్ణరేఖ

చెరువు శిఖం భూమి కబ్జా చేసినట్లు తమ దృష్టికి కూడా వచ్చిందని, పరిశీలించి వారిపై చర్యలు తీసుకుంటామని ఎన్ఎస్పి ఏఈ సువర్ణరేఖ తెలిపారు.

రేషన్ డీలర్‌ను విధుల నుంచి తొలగింపు

- అదనపు కలెక్టర్ లత ఆకస్మిక తనిఖీ
- హరితహారం మొక్కలు నాటే తీరుపై ఆగ్రహం

నవతెలంగాణ-ఆత్మకూర్(ఎస్)

మండల పరిధిలోని పాత సూర్యాపేట గ్రామ రేషన్ షాపును జిల్లా అదనపు కలెక్టర్ లత శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా రేషన్ షాప్‌లో ఉండవలసిన బియ్యం కంటే అదనంగా రెండు క్వింటాల బియ్యం నిల్వ ఉండడంతో రేషన్ డీలర్‌ను ప్రశ్నించింది. సరియైన సమాధానం ఇవ్వకపోవడంతో అతన్ని విధుల నుండీ తొలగించి 6ఏ కేసు నమోదుకు ఆదేశించింది. దీంతో తాసిల్దార్ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో అర్ఐ రమేష్ రేషన్ షాపును పరిశీలించి డీలర్ను విధుల నుండి తొలగించి పక్క గ్రామం డీలర్‌కు తాత్కాలిక బాధ్యతలు ఇచ్చినట్లు తహసిల్దార్ వినోద్ కుమార్ తెలిపారు. అనంతరం మండల తహసిల్దార్ కార్యాలయంలో రికార్డులను పరిశీలించి ధరణి, ప్రజావాణి దరఖాస్తులను అడిగి తెలుసుకున్నారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలన్నారు. ఆత్మకూర్ ఎస్ మండల కేంద్రంలో రోడ్లకు



ఇరువైపులా నాటుతున్న మొక్కలను ఆమె పరిశీలించారు. గుంతలు లోతుగా మొక్కలు చిన్నగా ఉండడంతో ఆమె అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి నాగేశ్వర శర్మ, తహసిల్దార్ వినోద్ కుమార్, ఎంపీడీవో హసీం, ఏవో దివ్య డిప్యూటీ తహసిల్దార్ హరిచంద్ర ప్రసాద్, ఎం పి ఓ సంజీవ, ఏ పీ ఓ ఈశ్వర్ తదితరులు ఉన్నారు.

నాటుసారా కేసులో ముగ్గురిపై బైండోవర్

నవతెలంగాణ-పెన్ పహాడ్

నాటుసారా నిర్మూలనలో భాగంగా మండల వ్యాప్తంగా శుక్రవారం తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని చిన్నగారకుంట, యల్లప్పకుంట, జల్మాలకుంట తండాలకు చెందిన భూక్యా పద్మ గుగులోతు పాపమ్మ భూక్య లక్ష్మి అను ముగ్గురు మహిళలు నాటుసారా తయారు చేస్తూ పట్టుబడగా మండల డిప్యూటీ తహసిల్దార్ ధరవత్ లాలునాయక్ ఎదుట శుక్రవారం హాజరుపరచారు. ఈ సందర్భంగా ఆయన వారికి బైండోవర్ విధించారు. బైండోవర్ ఉల్లంఘించిన యెడల ఒక లక్ష రూపాయలు జరిమానా లేదా మూడు సంవత్సరాలు జైలు శిక్ష విధించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

డీసీసీబీ చైర్మెన్‌కు శుభాకాంక్షలు తెలిపిన మెట్టు

నవతెలంగాణ-బీబీనగర్



ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ చైర్మెన్‌గా ఎన్నికైన కుంభం శ్రీనివాస్‌రెడ్డికి పీఏసీఎస్ చైర్మెన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి శుక్రవారం ఆయన నివాసగృహంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా బీబీనగర్ సహకార సంఘం అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ఆయన్ను కోరారు. ఈ కార్యక్రమంలో వలిగొండ మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కొట్టం కర్నాకర్‌రెడ్డి మెట్టు మోహన్‌రెడ్డి, రామస్వామి నివాస్‌రెడ్డి, ఆముదాల పాండుగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

కళాకారులకు డప్పులు పంపిణీ

నవతెలంగాణ-గుండాల



మండలంలోని వస్తాకొండూర్ గ్రామంలోని సుమారు 20 మంది కళాకారులకు మాజీ వార్డు మెంబర్ శ్యామల శ్రీశైలం డప్పులను పంపిణీ చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పీఏసీఎస్ చైర్మెన్ లింగాల భిక్షంగౌడ్ మాట్లాడుతూ శ్రీశైలం తన స్వంత ఖర్చులతో కళాకారులను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఇంద్రపాల్‌యాదవ్,లింగాలఅనిల్‌కుమార్, రామచంద్రయ్య, రాములు,రవి, దర్గయ్య, ముత్తయ్య,సోమయ్య,భాష తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-రాజపేట

మండలంలోని పారుపల్లి గ్రామంలో భూపతి బాలాంజలి ఇటీవల విద్యుత్ షాక్‌కు గురై మరణించడం జరిగింది.వారి కుటుంబానికి ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మెన్ రాపోలు లక్ష్మారెడ్డి 50 కిలోల బియ్యం అందజేశారు. అదేవిధంగా నవ తెలంగాణ రిపోర్టర్ చీర మహిపాల్ వారి తండ్రి చీర బీరప్ప జ్ఞాపకార్థం వారి కుటుంబానికి సంతాపం తెలియజేసి 25 కిలోల బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో గౌర బక్కయ్య, మోటే బాల మల్లేశం, జూకంటి సత్యం, మోత్కుపల్లి నవీన్, మోటే నర్సింలు, జానకి రాములు, బొమ్మగాని నర్సింలు ,గడ్డం కపిల్ వారికుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి మోత్కుపల్లికి సన్మానం

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలం పారుపల్లి గ్రామానికి చెందిన మాజీమంత్రి రాష్ట్ర నాయకులు మోత్కుపల్లి నర్సింహులు జన్మదినం సందర్భంగా పలువురు సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామివారిని దర్శించుకున్న అనంతరం రాజపేట మండల నాయకులు శాలువలు పుష్పగుచ్ఛం,ప్రత్యేక జ్ఞాపికతో సత్కరించారు. మదర్ డైరీ డైరెక్టర్ గొల్లపల్లి రామ్‌రెడ్డి, మోత్కుపల్లి ప్రవీణ్, ఆర్కాల గాల్‌రెడ్డి, పాండవుల భాను ప్రకాష్ గౌడ్, పాకాల క్రిస్టఫర్, మోత్కుపల్లి రవి, బొందుగుల స్వామి, రాజపేట మండల జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు ఉప్పల రమేష్, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.



ఆలేరుటౌన్: మాజీమంత్రి , ఆలేరు మాజీ శాసనసభ్యులు మోత్కుపల్లి నరసింహులను జన్మదినం సందర్భంగా కొలనుపాక గ్రామంలో శుక్రవారం శ్రీ మార్కండేయ పద్మశాలి సంఘం అధ్యక్షులు నోముల వాసుదేవ్మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శాలువాతో ఘనంగా సన్మానించారు. మోత్కుపల్లి జన్మదినం పురస్కరించుకొని గ్రామంలో వివిధ రకాల పూలమొక్కలు నాటారు.మోత్కుపల్లిపై తన అభిమానం చాటుకున్నారు.

రూ.10 వేల ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

భువనగిరి మండలంలోని గౌస్‌నగర్ గ్రామానికి చెందిన ప్రిన్స్ టైలర్ ప్రోపేటర్ రాచర్ల శంకరప్ప ఇటీవల అనారోగ్యంతో మరణించగా, ఆయన కుటుంబానికి శివ స్వాముల బృందం తరపున పదివేల రూపాయల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నల్లమాసు బాలరాజు గౌడ్, భూష బోయిన నరసింహయాదవ్, పాక జహంగీర్ యాదవ్, నల్లమసు ప్రసాద్‌గౌడ్, రాగీరు పాండు గౌడ్, పాక శంకర్ యాదవ్, పాక మహేష్ యాదవ్, రాగిరి బాలరాజు గౌడ్, బోడపట్ల మోహన్ రెడ్డి, భూష బోయిన సాయి, ఈర్ల భాస్కర్, కుటుంబ సభ్యులు రాచర్ల కమలమ్మ, రాచర్ల వేణు పాల్గొన్నారు.

అదేవిధంగా భువనగిరి మండలంలోని చందుపట్ల గ్రామ మహిళా రైతు చెంచారపు నర్సమ్మ (65) అనారోగ్యంతో మృతి చెందగా ఆమె కుటుంబానికి పీఏసీఎస్ చందుపట్ల బ్యాంకు తరపున రూ.30 వేల ఆర్థికసహాయాన్ని బ్యాంకు చైర్మెన్ మందడి లక్ష్మీనర్సింహారెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం డైరెక్టర్లు శ్రీ బల్గూరి మధుసూదన్‌రెడ్డి, సుబ్బురు.మహేందర్, సంఘం సిబ్బంది సీఈఓ దంతూరి.నర్సింహ, గుర్రం నాగరాజు, సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

నవతెలంగాణ-తుర్కపల్లి

మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బోడ భాగ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై మండలకేంద్రంలోని హైస్కూల్‌లో మధ్యాహ్న భోజనకార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి గోడ భాగ్య మాట్లాడుతూ ఏడాదికాలంగా కోడిగుడ్ల బిల్లును చెల్లించడంలేదన్నారు. నెలల తరబడి ఇతర బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు.ఎన్నికల మేనిఫెస్టోలో మధ్యాహ్న భోజన కార్మికులకు పదివేల గౌరవ వేతనం ఇస్తామని రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు.వారికి గుర్తింపు కార్డులు ఇవ్వాలని, యూనిఫామ్ ఇవ్వాలని సబ్సిడీతో బ్యాంకు రుణాలివ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు పోతరాజు జహంగీర్,మధ్యాహ్న భోజన కార్మికులు బి.పాషా తస్లీమా. రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.



ప్రజాసమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-బొమ్మలరామారం

మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజలెదుర్కుంటున్న సమస్యలను పరిష్కరించాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బొలగాని సత్యనారాయణ డిమాండ్ చేశారు.శుక్రవారం మండలంలోని మర్యాల గ్రామంలో ఆ పార్టీ మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సభ అధ్యక్షులు రాజప్ప ,మండల కార్యదర్శి అన్నెబోయిన వెంకటేశం, వడ్లకొండ భారతమ్మ, పల్లపు మల్లేష్,ఉడుత మైసయ్య, చిప్పల జయమ్మ ,బుజ్జి, కె ఆనంద్, జిన్నా బాలరాజు ,పుల్లూరి పద్మ, మౌనిక, రెడ్యానాయక్ ,విట్టల్ నాయక్, జెర్రల్ల సాయిలు, రేపాక మీనయ్య, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలియజేసిన మున్సిపల్ చైర్‌పర్సన్

నవతెలంగాణ-మోత్కూర్

రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మెన్‌గా పదవి బాధ్యతలు చేపట్టనున్న సందర్భంగా మోత్కూరు మున్సిపాలిటీలోకే చెందిన నాగరిగారి ప్రీతమ్‌ను మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవిత లక్ష్మీ నరసింహారెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుండగోని రామచంద్రుగౌడ్ శుక్రవారం హైదారాబాద్ తన స్వగృహంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .ఎన్ఎస్‌యూఐ విద్యార్థి నాయకుడిగా అంచెలంచెలుగా ఎదిగి, రాహుల్‌గాంధీ టీమ్ సభ్యులుగా,కాంగ్రెస్ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడిగా ప్రీతం అందించిన సేవలు ఎనలేనివని కొనియాడారు.భవిష్యత్‌లో మరిన్ని ఉన్నతపదవులు పొందాలని ఆకాంక్షించారు.వీరి వెంట రెడ్ క్రాస్‌సొసైటీ యూత్ జిల్లా అధ్యక్షుడు బీసు మత్స్యగిరి ఉన్నారు.



సట్టు తిరుమలేశ్‌ను సత్కరించిన మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-రాజపేట

బీఆర్ఎస్ మండల అధ్యక్షునిగా ఎన్నికైన సట్టు తిరుమలేశ్‌ను గురువారం మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డి శాలువాతో సత్కరించి మాట్లాడారు.తిరుమలేశ్ మొదటగా గొంగిడి దంపతులకు కృతజ్ఞతలు తెలిపిన అనంతరం తిరుమలేశ్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, పార్టీ మండల సెక్రెటరీ జనరల్ సంధిల భాస్కర్‌గౌడ్, యువజన విభాగం మండల శాఖ అధ్యక్షులు పల్లె సంతోష్‌కుమార్ గౌడ్, పీఏసీఎస్ వైస్‌చైర్మెన్ కాకల్ల ఉపేందర్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు బెడిద వీరేశం తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు రాజపేటలోని సట్టు తిరుమలేశ్ నివాసగృహంలో మాజీ ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరిగౌడ్, భవన నిర్మాణ కార్మికసంఘం నాయకులు చంద్రయ్య తదితరులు చేనేత శాలువాతో సత్కరించారు.



అవుట్ సోర్సింగ్ ఏఎన్‌ఎంలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

అవుట్ సోర్సింగ్ ఏఎన్‌ఎంలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం అవుట్ సోర్సింగ్‌ఏఎన్‌ఎంల ఉద్యోగకాలాన్ని పొడిగించాలని ,ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరుతూ తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు దాసరి పాండుతో కలిసి డీఎంహెచ్‌ఓకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 2300 మంది అవుట్‌సోర్సింగ్ ద్వారా మూడేండ్లుగా విధులు నిర్వహిస్తున్నారని, వీరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని,గుర్తింపు కార్డులు ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కవిత, మంజుల,సంధ్య, తేజ,పద్మ ప్రశాంతి,జమున పాల్గొన్నారు.



ఆరోగ్య ప్రపంచం కోసం జనాభా నియంత్రణ అవసరం



నవతెలంగాణ-భువనగిరి

ఆరోగ్యకరమైన ప్రపంచం నిర్మాణం కోసం జనాభా నియంత్రణ అవసరం అని యాదాద్రి భువనగిరి జిల్లా కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి పెసరు లింగారెడ్డి అన్నారు.ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా శుక్రవారం జిల్లాలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు వెన్నెల కళాశాలలో గోడ పత్రిక (పోస్టర్) తయారీ పోటీలు నిర్వహించారు.పోటీలలో పాల్గొన్న విద్యార్థులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. స్త్రీల సాధికారత కోసం జనాభా నియంత్రణ మరియు ఆరోగ్యకర జీవన విధానం అనే అంశాలలో గోడ పత్రిక తయారీ పోటీలో జిల్లా స్థాయిలో గెలుపొందిన విద్యార్థులు మొదటి బహుమతి ఎస్.డాలి శ్రీకళ,10వ తరగతి,ఆదర్శ పాఠశాల,చౌటుప్పల్, రెండవ బహుమతి, పి.సాయి కిరణ్, 10వ తరగతి,జి.ప.ఉన్నత పాఠశాల,వెల్వర్తి, మూడవ బహుమతి ఎస్.కే.జోయా జోబీన్,9వ తరగతి,జి.ప.బాలికల ఉన్నత పాఠశాల, రామన్నపేట, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహాలక్ష్మి, రమాదేవి, రాములు,కృష్ణ పాల్గొన్నారు.



విద్యార్థులకు డ్రెస్ మెటీరియల్ అందజేత

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని వీరవెల్లి గ్రామంలో భువనగిరి జిల్లాకేంద్రంలోని కస్తూరి హస్పటల్ అధినేత డాక్టర్ కస్తూరి లక్ష్మీనారాయణ శుక్రవారం పాఠశాల విద్యార్థులకు డ్రెస్‌మెటీరియల్, పెన్, పెన్సిళ్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన సొంత గ్రామం కావడంతో విద్యార్థులకు తన వంతు సహకారంగా డ్రెస్ మెటీరియల్స్, ఇతరసామగ్రి అందజేశానన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్యాంసుందరి, తాజా మాజీ సర్పంచ్ తంగిలపల్లి కల్పనా శ్రీనివాసచారి, తాజా మాజీ ఎంపీటీసీ కంచి లలిత మల్లయ్య, విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అన్నంపట్ల కృష్ణ

నవతెలంగాణ-భువనగిరి అర్బన్

ఈనెల 15, 16,17వ తేదీలలో హనుమకొండ పట్టణంలో నిర్వహిస్తున్న కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్రస్థాయి సామాజిక శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు అన్నంపట్ల కృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు.సమాజంలో అట్టడుగున ఉన్న నిమ్న జాతులు సమగ్ర అభివృద్ధి చెందాలంటే సమాజంలో వస్తున్న మార్పులను అందుకోవాల్సిన అవసరం ఉందన్నారు.దళితులకు ఉన్న చట్టాలు, అమలు, దాడులు, సంక్షేమ పథకాలు అమలు, అభివృద్ధి, పోరాట కార్యక్రమాలు రూపొందించడానికి దళిత యువతీ, యువకులను విజ్ఞానం అందించడానికి , సమస్యలపై చర్చించి పోరాటాలను రూపొందించడానికి మూడు రోజులపాటు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నారని తెలిపారు.

ట్రినిటీలో ఘనంగా పసుపుదినోత్సవం

నవతెలంగాణ-చౌటుప్పల్

ఆనందానికి, శక్తికి, సృజనాత్మకతకు ప్రతీక పసుపు రంగు అని విద్యార్థులకు తెలిపేందుకు శుక్రవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని ట్రినిటీ విద్యాసంస్థలో పసుపు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యాసంస్థల చైర్మెన్ కేవీబీ.కృష్ణారావు జ్యోతిప్రజ్వలన చేశారు. అనంతరం ప్రిన్సిపాల్ అండ్ డైరెక్టర్ డాక్టర్ ఉజ్జిని మంజుల మాట్లాడారు. పసుపు రంగు విశిష్టతను తెలుపుతూ పసుపును మన వంటింట్లో రంగులా కాకుండా ఆహార పదార్థాల నిల్వకు రుచిగా వాడుతారని తెలిపారు.జంతువులు, మానవాళికి గాయాలు తగిలితే యాంటీ సెప్టిక్ కాకుండా పసుపును పూస్తారని తెలిపారు. పసుపు రంగులో ఉన్న బెలూన్స్, అరటి, మామిడి, జామ, నిమ్మ, బత్తాయి, పైనాపిల్, మంచి గుమ్మడి పండ్లను, పప్పు ధాన్యాలను, పసుపు రంగు వంటకాలను ప్రదర్శిస్తూ విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో సమన్వయకర్తలు మాలిక్, శివరాణి, నీరజ, స్వప్న, అనూష, లక్ష్మీ, ప్రియ, జ్యోతి, సింధు, ఉమామహేశ్వరి, హారిక, శిరీష, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





ప్రభుత్వ ప్రత్యేక ప్లీడర్ల నియామకం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

జిల్లాలో నలుగురు ప్లీడర్లను లా ఆఫీసర్లుగా విధులను నిర్వహించాలని కలెక్టర్ హనుమంతు కె.జెండగే శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు.హైకోర్టు పరిధిలో ఉన్న ఆయా కోర్టులలో విధులు నిర్వహించడానికి అదనపు ప్రభుత్వ ప్లీడర్లు, ప్రత్యేక ప్రభుత్వ ప్లీడర్లు, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్లను శాసన వ్యవహారాలు, న్యాయశాఖ ఎంపిక చేసింది.కల్లూరి రవీందర్‌రెడ్డి, అడిషనల్ గవర్నమెంట్ ప్లీడర్‌గా ఎం.ఏ రహీమ్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్లుగా ఆలేరు మండలానికి చెందిన భీమగాని హరిబాబుగౌడ్‌తో పాటు మక్తాల నరసింహ లను ఆరు నెలల కాలానికి కాకుండా ప్రభుత్వం నియామకాలు చేపట్టే వరకు సీనియర్ సివిల్ కోసం అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ జడ్జి కోర్టు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్ భువనగిరి, ఆలేరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు,రామన్నపేట చౌటుప్పల్ కోర్టులలో విధులు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు.

'ఆటోడ్రైవర్లకు ఇచ్చిన హామీలు అమలుచేయాలి'

నవతెలంగాణ-భువనగిరి అర్బన్

కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం భువనగిరి పట్టణంలోని హైదరాబాద్‌చౌరస్తాలో ఇండియన్ ఆటోడ్రైవర్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండాను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఉపాధి కోల్పోయిన ఆటో కార్మికుల కుటుంబాలకు ప్రతి నెల రూ.10 వేలు ఇచ్చేంత వరకు త్వరలో రాష్ట్ర వ్యాప్త ఆందోళనలు నిర్వహిస్తా మన్నారు. భువనగిరిలో ఆటోలకు పార్కింగ్ స్థలం కేటాయించాలని, కొత్త బస్టాండ్ లో ఆటో స్టాండ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.వారికి జీవనభృతి కింద నెలకు రూ.10వేలివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, ఆటోయూనియన్ జిల్లా అధ్యక్షులు గనబోయిన వెంకటేష్ (రాణా)సీనియర్ నాయకులు గొర్లలక్ష్మణ్, ఎండీ షరీఫ్, ఇండియన్ ఆటో డ్రైవర్స్ యూనియన్ నాయకులు శానవాజ్, శకూర్, సల్మాన్, శ్రీను, చాంద్, అజయ్, జమీర్, సుల్తాన్, డానియేల్, స్వామి, ఆనంద్, షఫీ, పరమేష్, కృష్ణ, నర్సింహ పాల్గొన్నారు.



పలువురి ప్రశంసలు పొందిన డాక్టర్ వంగపల్లి అంజయ్యస్వామి



నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణానికి చెందిన ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర ధార్మిక పరిషత్ చైర్మెన్, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామిని హైదరాబాదులో శుక్రవారం పలువురు ప్రశంసించారు . ఇటీవల జరిగిన ఐవీఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ కార్యవర్గ ప్రమాణ స్వీకారానికి ఇన్‌చార్జిగా ఉన్న డాక్టర్ వంగపల్లి ఆధ్వర్యంలో దిగ్విజయంగా పూర్తి చేసినందుకు ఐవీఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్తా నివాసంలో వారిని కలిసిన సందర్భంగా డాక్టర్ వంగపల్లిని శాలువాతో సత్కరించారు. హైదరాబాద్ రాంనగర్ గుండు ప్రాంతంలో నీ గౌడ సంఘం జాతీయ అధ్యక్షుడు నక్క కృష్ణగౌడ్ కార్యాలయాన్ని సందర్శించిన సందర్భంలో తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం అధ్యక్షుడు పంజాల వెంకట్ గౌడ్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ రేణుక ఎల్లమ్మ భక్త బృందం సభ్యులు, ఐవీఎఫ్ నాయకులు పాల్గొన్నారు.



ప్రజాసమస్యలపై పోరాటాలే సీపీఐ లక్ష్యం

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

ప్రజా సమస్యలపై పోరాడడమే సీపీఐ లక్ష్యమని పార్టీ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు అన్నారు.శుక్రవారం పట్టణంలో జరిగిన ఆ పార్టీ మండల జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు.పాలకులు ప్రజలకు ఇచ్చిన హామీల నెరవేర్చే విధంగా పోరాటాలు నిర్వహించాలని అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్నారు.యాదగిరిగుట్ట ప్రజలకు ఇబ్బందికరంగా మారిన బిడ్జిని తొలగించాలని గుట్టలో ఉన్న బస్టాండ్ లో అన్ని బస్సులు ఆగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.మండల సహాయ కార్యదర్శి పేరబోయినమహేందర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, బండి జంగమ్మ,మండల కార్యదర్శి కల్లేపల్లి మహేందర్,జిల్లా కౌన్సిల్ సభ్యులు బబ్బురి శ్రీధర్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు గోరేటి రాములు, మున్సిపల్ కో ఆప్షన్‌సభ్యులు పేరబోయినపెంటయ్యపట్టణ కార్యదర్శి గోపగాని రాజు, కార్యవర్గ సభ్యులు ఆరే పుష్ప, మునుకుంట్ల నర్సమ్మ,పేరబోయిన బంగారి, మాటూరు మల్లయ్య పాల్గొన్నారు.

జనవిజ్ఞాన వేదిక జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

నవతెలంగాణ-భువనగిరి

జన విజ్ఞాన వేదిక ఐదవ జాతీయ మహాసభలను ఈనెల 14న బెంగుళూరులోని బసవపుర మెయిన్‌రోడ్డులో గల ఆర్కే కన్వెన్షన్‌హాలుల్‌లో నిర్వహిస్తున్నట్లు జన విజ్ఞాన వేదిక యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ కొడారి వెంకటేష్ అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. గత 36 సంవత్సరాలుగా ప్రగతి కోసం సైన్, ప్రజలకోసం సైన్స్, శాంతి కోసం సైన్స్, స్వావలంబన కోసం సైన్స్ అనే నినాదాలతో మెరుగైన పౌర సమాజ నిర్మాణం కోసం జన విజ్ఞాన వేదిక కృషి చేస్తుందన్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర, కోల్ కతా, చెన్నై లాంటి నగరాల్లో జన విజ్ఞాన వేదిక పనిచేస్తుందని తెలిపారు. విద్యార్థులు, యువతీ యువకులు జన విజ్ఞాన వేదిక సంస్థలో సభ్యులుగా చేరి, మూఢనమ్మకాలను, మూఢవిశ్వాసాలను విడనాడి 'సైన్స్ పురోభివృద్ధికి" కృషి చేయాలని కోరారు.



ప్రమాద బాధితునికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-ఆలేరు టౌన్

ఆలేరు పట్టణంలో మూడవ వార్డు పరిధిలో చింతకింది వెంకటేష్ గత నెల 23వ తారీకు రాయగిరి ఫ్లైఓవర్ పై కారు ప్రమాదం జరగగా, కుటుంబానికి ఆరుగురు కాళ్లు చేతులు విరిగి యశోద హాస్పిటల్ లో చికిత్స చేయించుకుని ఇంటికి రాగా, శుక్రవారం వారి కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ పరామర్శించినారు. ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య ,బీర్ ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్ , పిఎసిఎస్ చైర్మన్ మొగులగాని మల్లేష్ గౌడ్,కౌన్సిలర్ బేతి రాములు, కందుల శ్రీకాంత్,నాయకులు కొలుపుల హరినాథ్ ,పత్తి వెంకటేష్, షరాబు సంతోష్ ,దయ్యాల సంపత్, కుతాటి అంజన్,పుట్ట పవన్, జూకంటి చిన్న ఉప్పలయ్య, పెద్ద ఉప్పలయ్య పాల్గొన్నారు.

పాముకుంట హైస్కూల్ హెచ్‌ఎంకు సన్మానం

నవతెలంగాణ-రాజపేట

మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూతనంగా బాధ్యతలు చేపట్టిన చందారమేశ్‌కు పేరెంట్స్ శుక్రవారం శాలువాతో ఘనంగా సన్మానించారు. పేరెంట్స్ ప్రధానోపాధ్యాయులతో పాఠశాల అభివృద్ధి గురించి, మధ్యాహ్న భోజనం హాజరు పిల్లల హాజరు, ఉపాధ్యాయుల పనితీరు తదితర అంశాలపై చర్చించారు.ఈ కార్యక్రమంలో రెడ్డబోయినరాజు, బాలరాజురెడ్డి, చిక్కస్వామి, ఉపాధ్యాయులు గణేష్, సత్యానంద్, నారాయణ, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



మహిళా కాంగ్రెస్ జిల్లావర్కింగ్ ప్రెసిడెంట్ గా నాగమణి రెడ్డి

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్



మహిళా కాంగ్రెస్ కమిటీ నల్లగొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా పట్టణానికి చెందిన కందిమళ్ల నాగమణి రెడ్డిని జిల్లా కాంగ్రెస్ కమిటీ మహిళా విభాగం అధ్యక్షురాలు గోపగాని మాధవి నియమించారు.శుక్రవారం తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు , సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా నాగమణి రెడ్డి మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన అందరికి కృతజ్ఞతలు తెలిపారు.

పచ్చదనమే ఆహ్లాదకరం

నవతెలంగాణ-చిలుకూరు



పచ్చదనమే ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఇస్తాయని ఎంపీడీవో గిరిబాబు అన్నారు. శుక్రవారం మండలంలోని సీతారాంపురం గ్రామంలో హరితహారం మొక్కలను పరిశీలించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ప్రకృతి పచ్చదనమే గ్రామాలకు అందాన్నిస్తాయన్నారు. అనంతరం గ్రామపంచాయతీలో పలు రికార్డులను తనిఖీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అవినాష్ రెడ్డి ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

మెగాగ్యాస్ కంపెనీ నుండి సుంకిశాల వరకు ..

అధ్వానమైన బీటీరోడ్డుకు మరమ్మతులు చేపట్టాలి



నవతెలంగాణ-పలిగొండ

మండలంలోని సుంకిశాల పరిధిలో ఉన్న మెగా గ్యాస్ కంపెనీ నుండి సుంకిశాల గ్రామం వరకు అధ్వానంగా మారిన రెండు కిలోమీటర్ల మేరకు బీటీరోడ్డును పునర్నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సుంకిశాల గ్రామంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సిర్పంగి స్వామి,మండల కమిటీ సభ్యులు కొండే కిష్టయ్య మాట్లాడారు.సుంకిశాల గ్రామ పరిధిలో ఉన్న మెగాగ్యాస్ కంపెనీ నుండి సుంకిశాల గ్రామం వరకు గల బీటీ రోడ్డు రెండు కిలోమీటర్లలోపు పూర్తిగా ధ్వంసమైందన్నారు. ఈ రోడ్డుపై ఏర్పడిన గుంతల్లో రోడ్డుపై ప్రయాణం చేసే సుంకిశాల, పులిగిల్ల,గోలిగూడెం చెందిన ప్రయాణికుల ప్రజలు గుంతల్లో పడి గాయాలపాలవుతున్నారన్నారు. వెంటనే బీటీ రోడ్డు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. రెండు పర్యాయాలు బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉన్న పైళ్ల శేఖర్‌రెడ్డి ఎన్నిసార్లు ప్రజల నుండి విజ్ఞప్తులు చేసిన పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించినా పట్టించుకోలేదన్నారు. ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి స్పందించి ప్రజల సమస్యలను పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా సుంకిశాల గ్రామం నుండి వెలువర్తికి వెళ్లే బీటీ రోడ్డు గుంతలమైందని, వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరారు. పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ పోరుబాట కార్యక్రమం లో భాగంగా ఈనెల 25 నుండి 30 లోపు మండలవ్యాప్తంగా ఏర్పడిన సమస్యలపై తహసీల్దార్ కార్యాలయం ముట్టడి నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) గ్రామ శాఖ సహాయ కార్యదర్శి మంగ బాలయ్య,మాజీ ఉపసర్పంచ్ చెరుకు జంగయ్య, సీనియర్ నాయకులు గుర్రం సత్తిరెడ్డి,పబ్బతి గాని సత్తయ్య పోలేపల్లి పెద్ద స్వామి,మొగిలిపాక బొందయ్య,పోలేపల్లి రాములు,నారకట్లపల్లి ఎల్లయ్య,ఈర్లపల్లి మల్లేశం,ఎదవెల్లి రాములు,ఈర్లపల్లి నరసింహ,పోలేపల్లి ముత్యాలు,మొగిలిపాక సత్తయ్య,దేశమోని శేఖర్, వరకాంతం నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.



కాశవాడకాలనీలో రేషన్‌షాప్ ఏర్పాటు చేయాలి

మోత్కూర్ : మోత్కూర్‌లోని కాశవాడలో రేషన్ షాప్ ఏర్పాటు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, సీనియర్ నాయకులు పైళ్ల యాదిరెడ్డి, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పల్లె పల్లెకు పోరుబాట కార్యక్రమంలో భాగంగా మోత్కూర్‌లోని కాశవాడలో పర్యటించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ కాశవాడ, దాబాంగ్ల ఏరియాలో 500 కుటుంబాలు నివసిస్తున్నాయని, వీరంతా రోజుకూలీ చేసుకొని జీవించే నిరుపేదలు, రోజంతా పని మానుకొని రేషన్ కోసం దాదాపు రెండు కిలోమీటర్ల దూరం వెళ్లి రేషన్ తెచ్చుకోవాల్సి వస్తుందని, ఈ ప్రాంతంలో, రేషన్ షాప్ ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం పక్కన ఏర్పాటు చేసిన ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రంలో, ఆరోగ్య సిబ్బంది మరియు కావలసిన మందులను ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా చర్యలు చేపట్టాలని కోరుతూ, నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, జిల్లా కమిటీ సభ్యులు రాచకొండ రాములమ్మ, టౌన్ కార్యదర్శి కూరపాటి రాములు, గుండుబత్తుల్ల, ఎండీ గౌసియా, లాల్స్, మహార్, ఇమామ్, మోజాఫీ, సత్తిరి, దానేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24గంటల వైద్య సేవలు అందించాలి

గుండాల : గుండాల స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24 గంటల వైద్య సౌకర్యం కల్పించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మద్దెపురం రాజు ప్రభుత్వాన్ని కోరారు.శుక్రవారం సీపీఐ(ఎం) పోరుబాటలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో సందర్శించి ఆరోగ్య సిబ్బంది ఎంపీహెచ్‌ఈఓ రవి,ల్యాబ్ టెక్నీషియన్ వల్లపు కొమురయ్యయనని ఫార్మాసిస్ట్ స్వరూపను ఆరోగ్యకేంద్రంలో వున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు వంద మండి బయటి రోగులు వచ్చే దవాఖానలో 2004 వరకు 24 గంటల వైద్య సేవలు అందించారని గుర్తు చేశారు.వేదేయ్యగా ఖాళీగా ఉన్న ఫస్ట్ ఏఎన్ఎం,సెకండ్ ఏఎన్ఎం,ల్యాబ్ టెక్నీషియన్,ఫార్మసిస్ట్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్,అటెండర్,స్వీపర్ మొదలైన 18 పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.20 ఏండ్లుగా సంవత్సరాలుగా ప్రభుత్వాలు మారినా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మౌలిక సదుపాయాలు,అదనపు సిబ్బంది మొదలైన సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా



ఉన్నాయని విమర్శించారు.వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని విజ్ఞప్తి చేశారు.దవాఖానకు వచ్చే రోగులకు కనీసం తాగునీటి సౌకర్యం కల్పించాలని,గర్భిణీలు రోజులుగా ఆరోగ్య కేంద్రంలో సగభాగం ఫ్యాన్లు తిరగక,లైట్లు వెలగక సిబ్బంది,రోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే స్థానిక డాక్టర్ స్పందించి మరమ్మతు పనులు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ మండల కమిటీ సభ్యులు పోతరబోయిన సత్యనారాయణ, ఎండి ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి



- **మునిసిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్**

నవతెలంగాణ-నేరేడుచర్ల

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి ఇంటిలో మురికి నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని మునిసిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ అన్నారు. శుక్రవారం మునిసిపల్ పరిధిలోని పలు వార్డుల్లో డ్రైడే-ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని ఇండ్లలోని మురికి నీటి నిలువలు లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రపరుచుకోవాలని, ప్రస్తుత తరుణంలో సీజన్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున డెంగ్యూ, మలేరియా వంటి జ్వరాలు నుండి ముందస్తు జాగ్రత్తలు పాటించాలని ప్రజలను సూచించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ యెద వెల్లి. అశోక్ రెడ్డి కౌన్సిలర్లు రణపంగ, నాగయ్య, షేక్ షహనాజ్, ఎస్కే బాషా, తాలూరి సాయిరాం, కొదమగుండ్ల సరిత ,భానోత్ లలిత, నూకల సుగుణమ్మ మరియు వార్డు అధికారులు, మునిసిపల్ కార్యాలయ సిబ్బంది, మెప్మా సిబ్బంది ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.



సూర్యాపేట రూరల్: ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతపై దృష్టి పెట్టాలని రూరల్ ఎస్సై బాలు నాయక్ అన్నారు. శుక్రవారం రూరల్ పోలీస్ స్టేషన్‌లో పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఎఎస్సై రహీముద్దీన్ హెడ్ కానిస్టేబుళ్లు బాబు, సుదర్శన్, కానిస్టేబుల్ లు శోభన్ బాబు, చైతన్య, వెంకటేశ్వర్లు, సతీష్, ఉపేందర్ రావ్, సిబ్బంది అంజయ్య వెంకట్ రెడ్డి, మురళీ, వెంకట స్వామి ఉన్నారు.

నెంబర్ ప్లేట్ తప్పనిసరి : ట్రాఫిక్ ఎస్ఐ

నవతెలంగాణ-సూర్యాపేట



ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా నెంబర్ ప్లేట్ వాహనానికి ఉండేలా చూసుకోవాలని ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం అన్నారు. జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు శుక్రవారం స్థానిక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో నెంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనదారులకు కౌన్సెలింగ్ నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడారు. పట్టణంలో నెంబర్ ప్లేట్ లేకుండా నడుస్తున్న 70 ద్విచక్ర వాహనాలను పట్టుకోవడం జరిగిందని తెలిపారు. రోడ్డు ప్రమాదాల సమయంలో, వాహనం పార్కింగ్‌లో నిలిపి నప్పుడు చోరీకి గురైన సమయంలో నెంబర్ ప్లేట్ లేకపోవడం వల్ల వాహనాన్ని గుర్తించడం కష్ట సాధ్యమవుతుందన్నారు. మైనర్లకు వాహనాన్ని ఇవ్వవద్దన్నారు. ముఖ్యంగా వాహనాలకు సైలెన్సర్లను తొలగించి నడపడం నేరమన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టీబీ వ్యాధి అంతం అందరి బాధ్యత

నవతెలంగాణ-పెన్‌పహాడ్



టీబీ వ్యాధి అంతం అందరి బాధ్యత అని హెల్త్ శ్రీనివాసులు అన్నారు. మండల పరిధిలోని చీదెళ్ల గ్రామంలో శుక్రవారం ఏర్పాటు చేసిన టీబీ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025 లోపు టీబీ వ్యాధి అంతం చేయాలనే ఉద్దేశంతో ప్రత్యేకంగా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా దీర్ఘకాలికంగా దగ్గు, జ్వరం, బరువు తగ్గిపోవడం, తెమడతో రక్తం పడటం, ఆకలి మందగించటం వంటి వారిని గుర్తించి టీబీ పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. టీబీ రోహిత సమాజం కొరకు అందరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ లు రేణుక, మాధవి, ల్యాబ్ టెక్నీషియన్ హేమాబాయ్, ఆశాలు లలిత, లీలావతి, రాణి, నాగమణి, వనజ, గ్రామస్తులు పాల్గొన్నారు.

సీఐటీయూ సీనియర్ నాయకుని మృతి



నవతెలంగాణ నేరేడుచర్ల

సీఐటీయూ సీనియర్ నాయకులు షేక్ హుస్సేన్ గురువారం సాయంత్రం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్‌రావు ఆయన మృతదేహంపై ఎర్ర జెండా కప్పి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేరేడుచర్ల రైస్ మిల్ వ్యవస్థ ఏర్పడిన నాటినుండి రైస్ మిల్లులలో పనిచేస్తున్న హమాలీలందరినీ కూడగట్టి సీఐటీయూ నాయకత్వంలో తీసుకొచ్చా రన్నారు. నివాళులర్పించిన వారిలో సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్,సీనియర్ నాయకులు కుంకు తిరుపతయ్య సీఐటీయూ మండల కన్వీనర్ నీలా రామ్మూర్తి, ఎస్.కె ఆరీఫ్ ఎల్ల సైదులు, గుర్రం ఏసు, కోడాటి సైదులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి

నవతెలంగాణ-భువనగిరి అర్బన్

భువనగిరి పట్టణ కేంద్రంలోని బ్రిలియంట్ పాఠశాలలో శుక్రవారం క్యాబినెట్ ఎలక్షన్స్ నిర్వహించుకోవడం జరిగిందని పాఠశాల ప్రిన్సిపాల్ నక్క కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో ప్రతి సంవత్సరం సాధారణ ఎలక్షన్స్ తలపించేలా పాఠశాలలో హెడ్‌బాయ్ హెడ్ గర్ల్ కల్చరల్ సెక్రెటరీ స్పోర్ట్స్ సెక్రెటరీ డిసిప్లిన్ సెక్రెటరీలను విద్యార్థులు పాఠశాలలో ఓటింగ్ ద్వారా ఎన్నుకోవడం జరుగుతుందని తెలియజేశారు. విద్యార్థులలో అంతర్గతంగా దాగున్న నాయకత్వ లక్షణాలను వెలికితీయడం కోసం ఈ ఎలక్షన్స్ నిర్వహించినట్లు తెలిపారు.చదువుతోపాటు ఆటలు పాటలు సాంస్కృతికంగా అభివృద్ధి చెందాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఎలక్షన్ కమిషనర్గా పి.రాజు,పి.మాధవి, అమిత్, టి రాణి,ముంతాజ్‌బేగం, జి.మాధవి ,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మేకల దొంగలకు జరిమానా విధించిన జడ్జి

నవతెలంగాణ-భువనగిరి



యాదాద్రి భువనగిరి జిల్లా మసిపల్లి గ్రామానికి చెందిన బూషపాక పురుషోత్తం (25), పోతురం నవీన్ (25) లు మోత్కూర్ మండలం బుజిలాపురం, పాటిమట్ల గ్రామాల్లో మేకపోతులను దొంగతనం చేసి 2022లో అరెస్టయ్యారు. పోలీసులు కేసు నమోదు చేశారు. దొంగతనానికి సంబంధించిన సాక్ష్యాలను పోలీసులు రామన్నపేట కోర్టులో ప్రవేశ పెట్టారు. రామన్నపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ప్రదీప్, కేసు విచారణ చేసి, పోలీసులు ప్రవేశపెట్టిన సాక్ష్యాధారాల ఆధారంగా ఐపీ సీ సెక్షన్ 380 ప్రకారం దోషులు ఇద్దరికి 12 వేల రూపాయలు జరిమానా (ఒక్కొక్కరికి 6 వేల రూపాయల చొప్పున) విధిస్తూ గురువారం తీర్పు ఇచ్చారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన ఉపేందర్‌రెడ్డి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగామ ఉపేందర్‌రెడ్డి ఏఐసీసీ సభ్యుల ఆదేశాల మేరకు శుక్రవారం భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డితో కలిసి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. శాలువాతో సీఎంను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పార్టీకి సుదీర్ఘకాలం సేవలు అందించిన ఉపేందర్‌రెడ్డికి తగిన ప్రాధాన్యత కల్పించి, కార్పొరేషన్ చైర్మన్‌గా అవకాశం ఇవ్వాలని పార్లమెంట్ సభ్యులు కిరణ్ కుమార్‌రెడ్డి కోరారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ సీనియర్ల సహకారం మరవలేనిదని కొనియాడారు. పార్టీకి ప్రభుత్వానికి ఎంతో అవసరమని చెప్పారు. తనవంతు కృషిగా తప్పక అవకాశం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

విద్యార్థులకు హెటిరో సంస్థ చేయూత

నవతెలంగాణ- చిట్యాల టౌన్



మండలంలోని పిట్టంపల్లి, పేరేపల్లి అప్పర్ ప్రైమరీ స్కూల్, బొంగోని చెరువు ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు, ఆయా గ్రామాలలోని అంగన్వాడీ విద్యార్థులకు శుక్రవారం హెటిరో ఫౌండేషన్ ఆధ్వర్యంలో వెలిమినేడు లోని హిటిరో ఫార్మా యాజమాన్యం వారు ప్రతి ఒక్కరికి 2 జతల యూనిఫాం , నోట్ బుక్స్, జామెట్రీ బాక్స్, స్టేషనరీ సామాగ్రి,స్కూల్ బ్యాగ్‌లు అందజేశారు. ఈ సందర్భంగా హిటిరో కంపెనీ హెచ్ఆర్ లు సురేష్ , కరుణాకర్ మాట్లాడుతూ తమ కంపెనీ యాజమాన్యం అందించిన ఈ సౌకర్యాలను వినియోగించుకుని, బాగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. పిట్టంపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు వంతంగి కరుణాకర్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి హెటిరో గ్రూప్ వారు అందిస్తున్న చేయూత మరువ లేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పేరేపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సులోచన , బొంగోనిచెర్వు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధనలక్ష్మి , ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు జయంతి మాల , దయాకర్ , పాండు , సైదులు , సంపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలి

- **సీపీఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు పల్లా వెంకటరెడ్డి**

నవతెలంగాణ -దేవరకొండ



జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులను, శ్రీశైలం సొరంగ మార్గం పూర్తిచేసి, నక్కల గండి నుండి డిండి ఎత్తిపోతల పథకానికి నిధులు కేటాయించి పూర్తి చేయాలని సీపీఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో బొల్లె శైలేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఆ పార్టీ నియోజకవర్గ కౌన్సిల్ సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతుల రెండు లక్షల రుణమాఫీ చేయాలని , రైతు భరోసా విధులు చేసి వర్షాకాలం పంటలకు రైతులను ఆదుకోవాలని కోరారు. పెంచిన వృద్ధాప్య పింఛన్లు, వికలాంగుల పింఛన్లు వెంటనే అమలు చేయాలని, రేషన్ కార్డులు లేని వారికి రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహ రెడ్డి ,గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామావత్ అంజయ్య నాయక్, జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బొల్లె వెంకటరమణ, ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి పల్లె నరసింహ ,కౌన్సిల్ సభ్యులు బుద్దిరెడ్డి, ఉప్పునూతల వెంకటయ్య ,నూనె రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.



కోర్టు భవన నిర్మాణ పనులు ప్రారంభం

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలో నూతనంగా నిర్మించే కోర్టు భవనం నిర్మాణ పనులు నాణ్యతగా పూర్తి చేయాలి అని జూనియర్ సివిల్ జడ్జి ఎస్ శ్యాంసుందర్ అన్నారు. శుక్రవారం పట్టణంలో రూ.25 కోట్ల వ్యయంతో 4 అంతస్తుల్లో నిర్మిస్తున్న 4 కోర్టు భవన నిర్మాణ పనులకు అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి భవ్య, సెకండ్ క్లాస్ జడ్జి సత్యనారాయణలతో కలిసి శంకుస్థాపన చేసి మాట్లాడారు. భవన నిర్మాణ పనులను నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలని గుత్తేదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గట్ల నరసింహారావు, ప్రధాన కార్యదర్శి చింతకుంట్ల రామిరెడ్డి, సీనియర్ న్యాయవాదులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, ఎలక సుధాకర్ రెడ్డి, దేవ బత్తిని నాగార్జున రావు, కేవీఎస్ ప్రసాద్, తమ్మినేని హనుమంతరావు, సిలివేరు వెంకటేశ్వర్లు, ఈదుల కృష్ణయ్య, మేకల వెంకట్రావు, బొజ్జ కోటిరెడ్డి, పాలేటి నాగేశ్వరరావు, శరత్ బాబు, రాజారాం, శ్రీదేవి బార్ అసోసియేషన్ సభ్యులు సరికొండ హనుమంత రాజు, కోదారు వెంకటేశ్వరరావు, మంద వెంకటేశ్వర్లు, హేమలత, దొడ్డ శ్రీధర్, సామ నవీన్ కుమార్, షేక్ నాగుల్ పాషా, ధనలక్ష్మి పాల్గొన్నారు.

రహదారులపై వాహనాలు ఆపితే కేసులు

- **ఆరు నెలలుగా 12955 కేసులు: ఎస్పీ సన్ ప్రీత్ సింగ్**

నవతెలంగాణ-సూర్యాపేట



రహదారులపై అడ్డగోలుగా వాహనాలు నిలిపితే కేసులు నమోదు చేస్తామని, రోడ్డు ప్రమాదాల నివారణకు జిల్లాలో ఎప్పటికప్పుడు ప్రణాళికతో పని చేస్తున్నామని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తీవ్రమైన రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జాతీయ రహదారి ఎక్కడపడితే అక్కడ రోడ్డు వెంట పార్కింగ్ చేసిన వాహనాలే కారణమైనాయన్నారు. రోడ్డు వెంట అనధికారికంగా పార్కింగ్ చేసిన వాహనాలపై గడిచిన 6 నెలల్లో జిల్లాలో 12955 కేసులు నమోదు చేశామని తెలిపారు. జాతీయ, రాష్ట్ర రహదారులపై నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. సిబ్బంది అప్రమత్తంగా పని చేసి రోడ్డు నిబంధనలు ఉల్లంఘించే వాహనదారులపై ఎన్ఫోర్స్‌మెంట్ చేయాలని ఆదేశించారు.

దేవులపల్లి వెంకటేశ్వర్ రావు 40వ వర్ధంతి సభ

నవతెలంగాణ-చివ్వెంల



ప్రజాసమస్యలపై జరుగుతున్న విప్లవ పోరాటాలకు ముందుకు తీసుకుపోవడమే దేవులపల్లి వెంకటేశ్వర్‌రావుకు అందించే నివాళి అని గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పడిగె ఎర్రయ్య అన్నారు. దేవులపల్లి వెంకటేశ్వరరావు 40వ వర్ధంతి సభ మండలంలోని అక్కలదేవిగూడెంలో ఆయన సమాధి వద్ద నిర్వహించిన సంస్మరణ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేవులపల్లి వెంకటేశ్వరరావు తరిమెల నాగిరెడ్డి చెప్పిన విప్లవ బాటలో ముందుకు నడుస్తూ అనేక పోరాటాలను, ఉద్యమాలను ముందుకు తీసుకెళ్లడంలో యువ కార్యకర్తలు భుజస్కంధాల పైన ఎక్కువ బాధ్యత ఉన్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఓపీడీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ నంకర రమేష్ బాబు, రాష్ట్ర నాయకులు కామ్రేడ్ పోలెబోయిన ముత్తయ్య సురేందర్, గ్రామీణ పేదల సంఘం జిల్లా నాయకులు కామ్రేడ్ కొనకంచి వీరభద్రయ్య, పాలకూరి ఎల్లయ్య,ప్రజాతంత్ర విద్యార్థి సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ కట్ల బెనిన్, భాషిపంగు సునీల్, సుమన్, వెంకన్న, ఉమ్మడి ఖమ్మంనల్లగొండ జిల్లా కార్యకర్తలు, సానుభూతి పరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
శనివారం | జులై 13, 2024 | www.navatelangana.com

స్వామిని పరామర్శించిన దైద రవీందర్

నవతెలంగాణ-చిట్యాలటౌన్

మండలంలోని చినకాపర్తి గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ స్వామి ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు. శుక్రవారం ఆ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ స్వామిని పరామర్శించారు. ఆయన వెంట చినకాపర్తి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వెంకన్న,



కిషోర్ ,రుద్రారపు లక్ష్మయ్య, మామిడి నాగేష్ ,చుక్క గణేష్, దేశపాక మధు ,మామిడి స్వామి ,కొండ శంకర్ ,మహమ్మద్ ఉమర్ ,తదితరులు ఉన్నారు.

రైతుల ప్రయోజనాలే డీసీసీబీ బ్యాంకు లక్ష్యం

నవతెలంగాణ-చిట్యాలటౌన్

రైతుల ప్రయోజనాలే డీసీసీబీ బ్యాంకు లక్ష్యమని డీసీసీబీ వైస్ ఛైర్మెన్‌ఏసిరెడ్డి దయాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణకేంద్రంలో ఎన్‌డీసీసీబీ బ్యాంకు ని అయన సందర్శించారు. బ్యాంకు నిర్వహణ ను పరిశీలించి డిపాజిట్లు, లోన్ ల గురించి, బ్యాంకులో ఉన్న ఖాతాల గురించి స్థానిక బ్యాంకు మేనేజర్ కె. అశోక్ ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రైతుల ప్రయోజనాలకు బ్యాంకు అత్యధిక ప్రాధాన్యతని స్తుందన్నారు. ఇతర బ్యాంకుల కంటే ఫిక్స్‌డ్ డిపాజిట్లపై అత్యధిక వడ్డీ ఇవ్వనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ కె. అశోక్ అసిస్టెంట్ మేనేజర్ శభానా, నాగరాణి, అశ్విని, రవిచంద్ర, రాజమల్లయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



నోముల రాంరెడ్డి ఆశయాలను సాధిద్దాం

- **సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు**

నవతెలంగాణ-వలిగొండ రూరల్

అమరజీవి నోముల రాంరెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలని, ఆయన ఆశయాలు సాధించినప్పుడే ఆయనకు మనమిచ్చే ఘననివాళి అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజుగౌడ్, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి అన్నారు.శుక్రవారం మండలపరిధిలోని సంగెం గ్రామంలో నోముల రాంరెడ్డి 18వ వర్ధంతి నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నోముల రాంరెడ్డి ఉన్నత కుటుంబంలో పుట్టి పెరిగిన సీపీఐ(ఎం) డివిజన్ నాయకులు కందాల రంగారెడ్డి సారథ్యంలో సంగెం గ్రామంలో ప్రభుత్వ బంచరాయి, పోరంబోకు భూములను భూమిలేని పేదలకు పంచాలని వివిధకులాల వృత్తిదారులకు ఇవ్వాలని పెద్దఎత్తున పోరాటాలు నిర్వహించి ప్రభుత్వాల మెడలు వంచి వారందరికీ ప్రభుత్వ భూములు ఇప్పించారన్నారు. కల్లుగీత కార్మికుల హక్కుల కోసం,దున్నేవాడికే భూమి అనే నినాదంతో పోరాటాలు నిర్వహించారన్నారు. పరిసర గ్రామాలుగా ఉన్న గోకారం, ధర్మారెడ్డిపల్లి గ్రామాల్లో పార్టీ విస్తరణ కోసం నిరంతరం కృషి చేశారన్నారు.ఈ కార్యక్రమంలో రాంరెడ్డి సహచరులు సింగిల్ విండో ఛైర్మెన్ సుర్కంటి వెంకట్‌రెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్, మాజీ సర్పంచులు కీసరి రాంరెడ్డి కాసుల కృష్ణ,మాజీ ఎంపీటీసీ పబ్బతి మల్లేశం,శాఖ కార్యదర్శి మండల కమిటీ సభ్యులు భీమనబోయిన



జంగయ్య సీనియర్ నాయకులు ఏనుగు సాయి రెడ్డి, నోముల జంగారెడ్డి,అంగిడి దేవేందర్ రెడ్డి,సురకంటి లక్ష్మారెడ్డి,ఏనుగు ప్రభాకర్‌రెడ్డి,బండిగారి శంకరయ్య, వరికుప్పల మల్లేశం,కీసరిరంగారెడ్డి,మెట్టు రవీందర్‌రెడ్డి, చేగురి నర్సింహా,నారి రామస్వామి, మాడుగుల వెంకటేశం,జక్కుల వెంకటేశం,రాంరెడ్డి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

భూసారం పెంచేందుకు కృషి

- **వ్యవసాయ శాఖ జిల్లా అధికారి కే.అనురాధ**

నవతెలంగాణ-భువనగిరి

భూసారం పెంచదానికి ప్రభుత్వ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఈ సంవత్సరం జీలుగు, జనుము విత్తనాలను సబ్సిడీ మీద అందజేశామని వ్యవసాయ శాఖ జిల్లా అధికారి కె అనురాధ తెలిపారు. వ్యవసాయ సాగు విధానాలపై ప్రత్యేక సంచిక సందర్భంగా ఆమె నవ తెలంగాణతో మాట్లాడారు.



నకిలీ విత్తనాలు..

జిల్లాలో గతంలో నకిలీ విత్తనాల అమ్మకాలు ఎక్కువగా జరిగాయని ప్రస్తుతం వాటిని అరికట్టడంలో సఫలీకృతమయ్యామని తెలిపారు.ప్రభుత్వ అనుమతి ఉన్న విత్తనాల దుకాణాలలో మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని రైతులను చైతన్యవంతం చేశామన్నారు.ప్రయివేట్‌వ్యక్తులు అమ్మే విత్తనాలలో సరైనవి ఉండవని, వారు తక్కువ ధరకు రైతులకు అందిస్తారని, దీంతో దిగుబడి తగ్గే అవకాశం ఉందని, అధికారుల చేత ప్రచారం నిర్వహించామన్నారు.అనుమతి లేని విత్తనాలు నకిలీ విత్తనాలు మార్కెట్‌లోకి రాకుండా నివారించేందుకు నాలుగు మండలాలకు ఒకటి చొప్పున నాలుగు టాస్క్‌ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేసి పర్యవేక్షించామన్నారు.

జిల్లాలో పంటల సాగు వివరాలు.

జిల్లాలో వరి పంట కంటే పత్తి సాగు పెరిగే అవకాశం ఉంది. 2023 సంవత్సరం సాగు వివరాలు ఎకరాలలో ఇలా ఉన్నాయి. 2023 సంవత్సరంలో పత్తి 1,2,47.30 ఎకరాలలో, వరి 3,569.13 ఎకరాలు, నూనెగింజలు 45.04, చిరుధాన్యాలు 150.49, పప్పు ధాన్యాలు 32,482.39 ఎకరాల సాగుతో మొత్తము 4 9368.76 ఎకరాలలో సాగైంది.ఈ సంవత్సరం వ్యవసాయ శాఖ అంచనా ప్రకారం క్వింటాళ్లలో1,35000 ఎకరాలు, వరి 2,85, 500, చిరుధాన్యాలు 200, నూనె గింజలు 150, ఇతర పంటలు 8,500 మొత్తం 459850 ఎకరాలలో పంట సాగు పెరిగే అవకాశముందని అంచనా వేశారు.

పంచాయతీ కార్యదర్శిని నియమించాలని నిరసన

నవతెలంగాణ-మోత్కూర్

కార్యదర్శి లేక, ప్రత్యేక అధికారి రాక,20 రోజులుగా అధికారుల పర్యవేక్షణ లేక, పనులు కుంటుపడిన పాలడుగు గ్రామ పంచాయతీకి వెంటనే కార్యదర్శిని నియమించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మోత్కూర్ మండలం పాలడుగు గ్రామ పంచాయితీకి కార్యదర్శిని నియమించాలని కోరుతూ శుక్రవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయం ముందు నిరసన చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ కొన్ని రోజులుగా పంచాయితీ కార్యదర్శి సెలవు పెట్టి వెళ్ళగా, సర్పంచ్ స్థానంలో ప్రత్యేక అధికారిగా నిమితులైన, మోత్కూర్ డీటీఓ గ్రామానికి రాక ఇరవై రోజులవుతున్నప్పటికీ ఇన్‌చార్జి కార్యదర్శిని కూడా నియమించలేదని విమర్శించారు.దీంతో గ్రామంలో పారిశుద్యం, వీధిలైట్ల సమస్య ఏర్పడిందన్నారు.కార్యాలయానికి తాళం వేసి ఉండడంతో ప్రజలు తమ సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితి ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, కొంపల్లి ముత్తమ్మ శాఖ కార్యదర్శి పిట్టల చంద్రయ్య, సహాయ కార్యదర్శి చింతకింది



సోమరాజు, కొంపల్లి గంగయ్య, వడ్డేపల్లి లక్ష్మణ్, దడిపల్లి సైదులు, పంగ పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

చేనేతకార్మికుల సంక్షేమం పట్టని ప్రభుత్వం



నవతెలంగాణ-ఆలేరుటౌన్

చేనేత కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ .జనార్ధన్ ఆరోపించారు. ఆలేరు మండల కేంద్రంలో శుక్రవారం టీఎన్జీవో భవనంలో చేనేత కార్మికుల సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఆ సంఘం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ నేతన్నలు చేయూత (త్రిఫ్ట్ ఫండ్,చేనేత మిత్ర ,భీమా ఐదు లక్షల నుండి పది లక్షల వరకు పెంచాలని సూచించారు.ఆలేరు సిల్క్ సొసైటీ మాజీ అధ్యక్షులు చింతకింది మురళీ (మాజీ సర్పంచ్), చింతకింది మల్లేష్(అసూయంత్రం అవార్డు గ్రహీత)లు మాట్లాడుతూ, ఐసీఐసీఐ హెల్త్ కార్డులు,హౌస్ కం వర్క్ షెడ్,చేనేత బోర్డులను పునరుద్ధరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో చేనేత కార్మికులు,నాయకులు బేతి శ్రీను, బింగి నర్సింహులు, బేతి వెంకటేష్, రచ్చ దత్తు, గుజ్జ పాండరి, చిట్టిమల్ల కృష్ణ, ఎలగందుల సిద్దులు, కుర్రి సత్యనారాయణ, బిర్రు ఉప్పలయ్య, దార యాదగిరి, కుర్రి మార్కండేయ,బెజాడి కుమార్, ఇక్కిరి కుమార్,మచ్చ శ్రీను, రేగోటి ఉప్పలయ్య, రేగోటి వెంకటేశం, ఎలగందుల భాస్కర్,గుజ్జ పాండు, గుజ్జ హరికృష్ణ, యలగందుల హరికృష్ణ, భేతి సత్యం,చింతకింది గురిప్రసాద్,చింతకింది సత్యనారాయణ, ఆర్. ఉదయ్,భేతి చందు, భేతి ఆంజనేయులు, యలగందుల సత్యనారాయణ, బిర్రు సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు బదిలీలు సహజం

నవతెలంగాణ-త్రిపురారం

ఉపాధ్యాయులకు బదిలీలు సహజమేనని ప్రధానోపాధ్యాయులు ఉమ్మడి సైదిరెడ్డి, లావూరి వెంకన్న నాయక్ నందిపాటి అన్నారు. శుక్రవారం మండలంలోని చెన్నైపాలెం ఉన్నత పాఠశాలలో సుదీర్ఘకాలంగా పనిచేసి బదిలీ అయిన ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బదిలీలు జరిగిన ప్రదేశంలోను నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్యనారాయణ, సైదయ్య, నరసింహస్వామి, మాలోత్ దశరథ్‌నాయక్,సన్మాన గ్రహీతలు మక్ష నాయక్,అంజమ్మ,శ్రీదేవి, దుర్గామల్లేశ్వరి, నూతనంగా ఉపాధ్యాయులు విజయలక్ష్మి, శ్రీనివాస్,లక్ష్మి, ఝాన్సి, లలిత,జ్యోతి, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



కేదారేశ్వరుని చిత్రపటాన్ని మంత్రికి అందజేత

నవతెలంగాణ-చిట్యాలటౌన్

మండలంలో నేరడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిరబోయిన కృష్ణయ్య, అకుమంచమ్మల కుమారుడు శ్రీకాంత్ యాదవ్ రాష్ట్ర రోడ్డు భవనాలు మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డిని శుక్రవారం ఆయన నివాసంలో కేదారేశ్వరుని చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు జిట్టా బిక్షం తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉపాధిహామీపనులపై ప్రజావేదిక

నవతెలంగాణ-పెద్దవూర

నేడు స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఉపాధి హామీ పనుల పై ప్రజా వేదిక నిర్వహించనున్నట్టు ఇన్‌చార్జి ఎంపీడీఓ మహమ్మద్ హఫీజ్ ఖాన్ శుక్రవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ కార్యక్రమానికి ఉపాధి సిబ్బంది అందరూ హాజరు కావాలని తెలిపారు. మండలంలో చేపట్టిన పనులు, వేతన చెల్లింపుల పై నేడు10 గంటలకు ప్రజా వేదిక నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

రేషన్ దుకాణాల తనిఖీ

నవతెలంగాణ-చిట్యాలటౌన్

పట్టణంలోని , గ్రామాల్లోని రేషన్ షాపులను శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్, పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడైనా రేషన్ దుకాణం దారులు రేషన్ బియ్యం కొన్నట్టయితే వారి లైసెన్స్ ఆథరైజేషన్ రద్దు చేసి, క్రిమినల్ కేసులు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా కార్డుదారులు బియ్యం అమ్ముకుంటే వారికార్డును తొలగించనున్నట్టు తెలిపారు.





పశుసంచార వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

పశు సంచార వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారి డాక్టర్ నిఖిల అన్నారు. ఆలేరు మండల కేంద్రంలో శుక్రవారం 'నవతెలంగాణ'తో మాట్లాడారు.సంచార పశు వైద్యశాల క్లినిక్ చేసే వాహనాలు రెండు, జిల్లావ్యాప్తంగా పనిచేస్తున్నాయన్నారు. కాల్ సెంటర్ ద్వారా పశువులకు ,ఇతర సాదు జంతువులకు అనారోగ్య సమస్యలు తలెత్తినప్పుడు 1962 కు కాల్ చేయడం ద్వారా ఈ సేవలు ఉపయోగించుకోవచ్చని చేప్పారు. పశువుల ఇతర జంతువుల గర్భ సంబంధిత సమస్యలు చూడడంతో పాటు పశువులు ఈనే క్రమంలో సమస్యలు తలెత్తినప్పుడు మెరుగైన వైద్య చికిత్స కొరకు వెటర్నరీ వైద్యులను సంప్రదించాలని కోరారు. ఆలేరు నియోజకవర్గం వ్యాప్తంగా ఆలేరు , రాజపేట తుర్కపల్లి , బొమ్మలరామారం, యాదగిరిగుట్ట, మోట కొండూరు, గుండాల, ఆత్మకూరు ఎం, మండలాల వ్యాప్తంగా వైద్య సేవలు అందిస్తున్నారన్నారు. వాహనానికి అయ్యే ఖర్చు ఆన్లైన్ ద్వారా చెల్లిస్తారు.డాక్టర్ టీ వినీత, పారవేట్ మనోజ్ కుమార్, కెప్టెన్ వంశీ, హెల్పర్ అప్రోచ్ సంచార పశు వైద్యశాల సేవలలో పనిచేస్తున్నారని తెలిపారు.

విద్యార్థికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-నేరేడుచర్ల

క్రాంతినికేతన్ సంస్థ ఆధ్వర్యంలో కల్లూరు ఆవాస గ్రామం లాల్ లక్ష్మీపురంకు చెందిన శనగాని వంశీకి తండ్రి చిన్నతనంలో చనిపోయి, తల్లి కూలిపనులకు వెళ్తూ ఎలాంటి ఆస్తిపాస్తులు లేకుండా ఆర్థికంగా ఇబ్బంది పడుతూ చదువుకు వెళ్లే ఆర్థిక స్తోమత లేకపోవడంతో క్రాంతినికేతన్ స్వచ్ఛంద సంస్థను ఆశ్రయించగా మిత్రుల సహకారంతో శుక్రవారం నాడు హుజూర్నగర్ సీనియర్ సివిల్ జడ్జ్ జటా శ్యాం కుమార్, జూనియర్ సివిల్ జడ్జ్ పి మారుతి ప్రసాద్‌ల చేతుల మీదుగా క్రాంతినికేతన్ సంస్థ అధ్యక్షులు సుంకర క్రాంతి కుమార్, ప్రదీప్తి దంపతులు 20 వేల రూపాయల చెక్కును అందజేసి ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు.

ఆదర్శ పాఠశాలలో స్పాట్ అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని అనంతారం ఆదర్శ పాఠశాలలో 2024-25 విద్యాసంవత్సరానికి గాను ఆరవ తరగతి మరియు ఇంటర్మీడియట్ సిఇసి గ్రూప్ ప్రథమ సంవత్సరానికి మిగిలి ఉన్న ఖాళీల భర్తీకి స్పాట్ అడ్మిషన్స్ తీసుకోవడం జరుగుతుందని పాఠశాల ప్రిన్సిపల్ వేముల బాలరాజు తెలిపారు. ఆరవ తరగతిలో 8 సీట్లు, ఇంటర్మీడియట్ ఫస్టియర్ సిఇసిలో 10 సీట్లు ఖాళీగా ఉన్నాయని వీటిని స్పాట్ అడ్మిషన్స్ ద్వారా నింపడం జరుగుతుందని, ఆసక్తి గల విద్యార్థులు పాఠశాల కార్యాలయంలో వీలైనంత త్వరగా సంప్రదించగలరని తెలియజేశారు.

13,14,15వ తేదీల్లో ఎస్ఎఫ్ఐ జిల్లా స్థాయి శిక్షణా తరగతులు

నవతెలంగాణ -చిట్యాలటౌన్

ఈ నెల 13, 14, 15 తేదీల్లో ఎస్ఎఫ్ఐ జిల్లాస్థాయి రాజకీయ శిక్షణా తరగతులను నకిరేకల్ లో నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం మండల కార్యదర్శి జిట్టా సురేష్ తెలిపారు. శుక్రవారం పట్టణకేంద్రంలో కరపత్రాలు విడుదల చేశారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ శిక్షణ తరగతులకు అధిక సంఖ్యలో విద్యార్థి ప్రతినిధులు హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిట్టా దినేష్, చరణ్, పవన్, విజయ్ ,సాయి, వంశీ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

వనమహోత్సవంలో భాగస్వాములు కావాలి: ఎమ్మెల్యే



తిరుమలగిరిలో..

నవతెలంగాణ-తిరుమలగిరి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వన మహోత్సవ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు. శుక్రవారం ఆయన తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని తొమ్మిదవ వార్డు నందపురం గ్రామంలో అధికారులు నాయకులతో కలిసి వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మున్సిపల్ ఛైర్మన్ శాగంటి అనసూయ రాములు, వైస్ ఛైర్మన్ సరళ యాదవ్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్సోజు నరేష్, జిల్లా కాంగ్రెస్ నాయకులు సుంకరి జనార్ధన్, మూల అశోక్ రెడ్డి, కౌన్సిలర్లు బత్తుల శ్రీనివాస్, జితేందర్ రెడ్డి,కుదురుపాక శ్రీలత రాములు, పత్తేపురం సరిత నాగార్జున, గిలకత్తుల ప్రియలత రాము గౌడ్, తదితర కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సూర్యాపేట : పచ్చని చెట్లు ప్రగతికి మెట్లని, అందుకే ప్రతి ఒక్కరూ వారి ఇంటి ముందు మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణ కోసం పాటుపడాలని మున్సిపల్ ఛైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ అన్నారు. వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక పోస్ట్ ఆఫీస్ చౌరస్తా నుంచి పొట్టి శ్రీరాం సెంటర్ వరకు రోడ్డు ఇరుపక్కల మొక్కలు నాటిన అనంతరం ఆమె మాట్లాడారు. పట్టణ ప్రజలు ప్రతి ఒక్కరూ వారి ఇంటి ముందు మొక్కను నాటి దాన్ని కాపాడుతూ కావాల్సిన గాలిని నీరుని పొందే విధంగా మార్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ పుట్ట కిషోర్, కమిషనర్ బి శ్రీనివాస్, 48 వ వార్డు కౌన్సిలర్ వెలుగు వెంకన్న, కో ఆప్షన్ నెంబర్ వెంపటి సురేష్,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జీడికే ప్రసాద్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, అసిస్టెంట్ ఇంజనీర్ వరుణ్,ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ సిహెచ్ శివప్రసాద్, ఎఫ్ ఆర్ ఓ వసుంధర, టి ఎస్ ఎం శ్వేత, సి ఓ సువర్ణ, ఆర్పీలు, సానిటేషన్ సిబ్బంది, నర్సరీ సిబ్బంది పాల్గొన్నారు.

పీడీఎస్ బియ్యం పక్కదారి పట్టిస్తే కఠినచర్యలు

- **రేషన్ డీలర్లు సమయపాలన పాటించాలి**
- **ఆర్డీఓ శ్రీనివాసులు**

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్



పౌరసరఫరాల శాఖ ద్వారా పేదలకు పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తప్పవని ఆర్డీవో శ్రీనివాసులు అన్నారు. హుజూర్‌నగర్ మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలో ఉన్న రేషన్ షాప్‌ను శుక్రవారం హుజూర్‌నగర్ ఆర్డీవో శ్రీనివాసులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. రేషన్ దుకాణాల్లో రికార్డులను పరిశీలించి వినియోగదారులకు పంపిణీ చేసి షాపుకు మంజూరైన బియ్యం లెక్కలలో తేడాలు ఉండడంతో వారిపై క్రమశిక్షణ చర్యలకు నోటీస్ జారీ చేశారు. రేషన్ డీలర్లు బియ్యం పంపిణీ కొరకు సమయ పాలన పాటించాలని రేషన్ బియ్యం, పక్కదారి పడితే 6ఎ, కేసుతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. నియోజకవర్గ ప్రజలు అన్ని మండలాల్లో తహసీల్దార్లు, గిర్దావర్లు, ఇతర అధికారులు ఆకస్మిక తనిఖీలు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిటీసీఎస్ రాజశేఖర్, ఆర్ఐ పోటు సూర్యనారాయణ సిబ్బంది పాల్గొన్నారు.

న్యాయవిజ్ఞాన సదస్సులతో చట్టాలపై అవగాహన

నవతెలంగాణ-నేరేడుచర్ల

న్యాయ విజ్ఞాన సదస్సులు గ్రామాల్లో నిర్వహించడం ద్వారా గ్రామీణ ప్రజలకు చట్టాలపై అవగాహన వస్తుందని, హుజూర్ నగర్ సివిల్ సీనియర్ జడ్జ్ జిట్ట శ్యామ్ కుమార్, జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ అన్నారు. మండలంలో పెంచీకల్ దీన్నె గ్రామంలో మండల న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జక్కుల వీరయ్య అధ్యక్షతన న్యాయ విజ్ఞాన సదస్సుపై రైతు చట్టాలపై నకిలీ విత్తనాలపై శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు విత్తనాలు కొనేటప్పుడు రసీదులు తీసుకోవాలని, చట్టాలపై గాని న్యాయ వ్యవస్థ పై అవగాహన పెంచుకోవాలని, వ్యవసాయ భూములు, స్థలాల పట్టా ప్రకారంగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, సివిల్ సమస్యలు కోర్టు ద్వారా పరిష్కారమవుతాయని, చిన్న చిన్న కేసుల పరిష్కారం కొరకు లోక్ అదలకు ద్వారా పరిష్కార మవుతాయని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సైదులు, పాలకవీడు ఎస్ఐ లక్ష్మీ నరసయ్య, న్యాయవాదులు కాల్వల శ్రీనివాస్, భూక్యా నగేష్, మాధవ రెడ్డి, సుంకరి క్రాంతి కుమార్, ప్రదిప్తి,రమణరెడ్డి, మాజీ ఎంపీటీసీ లింగయ్య పాల్గొన్నారు.

